TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
సోమవారం జూన్ 17,2024




## జనం సొమ్ముతో... జగన్ మాయామహల్



2

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం జూన్ 17,2024పే%జీ :8 వె :రూ

# పట్టాలెక్కని ప్రాజెక్టులు

## ఏళ్ల తరబడి సాగుతున్న రైల్వే ప్రాథమిక, తుది సర్వేలు ,
## ప్రతిపాదనలో ఉన్నవి మంజూరు చేస్తే రూ.83,543 కోట్ల కొత్త పనులు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలో ప్రతిపాదిత రైల్వే లైన్ల తుది సర్వేలు త్వరితగతిన పూర్తి కావాలన్నా.. ఇప్పటికే మంజూరైన ప్రాజెక్టులకు జులైలో కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్‌లో అధిక నిధులు మంజూరు చేయాలన్నా ఎంపీల ఒత్తిడి ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వమూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రైల్వే నెట్‌వర్క్‌లో చాలా వెనకబడి ఉన్న తెలంగాణను సర్వేల పేరుతో రైల్వే శాఖ ఊరింపులకే పరిమితం చేస్తోంది. ప్రాథమిక సర్వే, తుది సర్వే అంటూ ఇటు దక్షిణ మధ్య రైల్వే, అటు రైల్వే బోర్డు సంవత్సరాలకు సంవత్సరాలు సాగదీస్తున్నాయి. ఫలితంగా ఏటా కేంద్ర బడ్జెట్‌లో కొత్త ప్రాజెక్టుల మంజూరులో రాష్ట్రానికి తగినంత ప్రాధాన్యం లభించడం లేదు. రాష్ట్రంలో తుది సర్వే మంజూరైన రైల్వే ప్రాజెక్టులు 30 ఉన్నాయి. ఇవి కార్యరూపం దాలిస్తే కొత్తగా రూ.83,543 కోట్ల రైల్వే పనులు మొదలవుతాయి.

**రైలు కూత వినని ప్రాంతాలెన్నో..**

భద్రాచలం, మేడారం, రామప్ప దేవాలయం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు.. జిల్లా కేంద్రాలైన వనపర్తి, సూర్యాపేట, నాగర్‌కర్నూల్‌తోపాటు



కొడంగల్, పరిగి, నారాయణపేట, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ వంటి వెనకబడిన ప్రాంతాలకు.. నిర్మల్, ఇచ్చోడ వంటి అటవీ ప్రాంతాలకు ఇప్పటివరకు రైల్వే అనుసంధానమే లేదు. రాష్ట్రంలోని 33 జిల్లాలనూ, లక్షపైన జనాభా ఉన్న అన్ని పట్టణాలనూ రైలు మార్గంతో అనుసంధానిస్తామంటూ కేంద్రం చేసిన ప్రకటన ప్రణాళిక దశలోనే ఉంది. తెలంగాణ ఆవిర్భవించాక కేంద్రం మంజూరు చేసిన ఫైనల్ లొకేషన్ సర్వే(ఎఫ్ఎల్ఎస్) ప్రాజెక్టుల సంఖ్య అంతకుముందు పదేళ్లతో పోలిస్తే పెరిగింది. అంతకుముందు పదేళ్లలో మిగతా2పేజీలో



## వార్డెన్ పోస్టులకు
## 24 నుంచి పరీక్షలు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, చిన్నారుల సంక్షేమ వసతి గృహాల్లో 581 వసతిగృహ సంక్షేమాధి కారులు, వార్డెన్లు, మాట్రన్, లేడీ సూపర్‌వైజర్ పోస్టులకు (ఉద్యోగ ప్రకటన నం.25/2022) ఈ నెల 24 నుంచి 29 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీఆర్‌టీ) విధానంలో రోజుకు నిర్దేశిత సంఖ్యలో అభ్యర్థులకు (మల్టీసెషన్స్) ఈ పరీక్షలు ఉంటాయని, నార్మలైజేషన్ విధానంలో మార్కుల లెక్కింపు ఉంటుందని కమిషన్ వెల్లడించింది రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, చిన్నారుల మిగతా 2 పేజీలో

## సిట్ చేతికి సాంకేతిక ఆధారాలు!



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)లో చట్టవిరుద్ధంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ దందాపై సాంకేతిక ఆధారాలు సేకరిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) కీలక ఆధారాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ కొండాపూర్‌లోని కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌కార్యాలయంలో తనిఖీలు చేసిన సిట్.. 3 సర్వర్లు, హార్డ్‌డిస్క్‌లతోపాటు 5 మాక్ మినీ డివైజ్‌లను జప్తు చేసింది. ఎస్ఐబీలో ఫోన్‌ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ సంస్థే సమకూర్చింది. దీంతో ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించిన యాక్సెస్ లాగ్స్, సెర్చ్ లాగ్స్ మిగతా2పేజీలో

## మేడిగడ్డలో భారీగా ఇసుక పూడిక

### 14 బ్లాక్‌లలో 92.77 లక్షల టన్నుల గుర్తింపు
### తవ్వి తరలించేందుకు టెండర్లు పిలిచిన టీజీఎండీసీ



2

## కేసీఆర్‌కు న్యాయవ్యవస్థపై నమ్మకం లేనట్లుంది
## ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

-విద్యుత్‌పై అసెంబ్లీలో న్యాయవిచారణ కోరిందే భారాస

-ఇప్పుడు కక్షసాధింపు అనేవారిది అవగాహన



2

## ఆగస్టులో 'ఫాక్స్‌కాన్' ఉత్పత్తులు షురూ!

-కొంగర కలాన్‌లో శరవేగంగా సాగుతున్న పనులు

-తొలి ఏడాదిలో 25 వేల మందికి ఉద్యోగావకాశాలు

2

## కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా
# దక్కాల్సిందే
### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కాల్సిందేనని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని న్యాయవాదులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ట్రైబ్యునల్ తీర్పు వచ్చేవరకు 50 శాతం వాటా కోసం ప్రయత్నించాలన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి సుప్రీంకోర్టు, ట్రైబ్యునళ్ల ముందు ఉన్న అంశాలపై సీనియర్ న్యాయవాదులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఇందులో సీనియర్ న్యాయవాదులు మిగతా 2 పేజీలో

# జులై ఆఖరులోగా తేల్చండి

## ఎన్టీపీసీ నుంచి 2,400 మెగావాట్ల కరెంటు కావాలా వద్దా!
## రాష్ట్ర విద్యుత్‌శాఖకు కేంద్ర మంత్రి ఖట్టర్ ప్రశ్న

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

విభజన చట్టం ప్రకారం రామగుండంలో తెలంగాణ కోసం ప్రత్యేకంగా ఎన్టీపీసీ నిర్మించే 2,400 మెగావాట్ల విద్యుత్కేంద్రం కరెంటు కావాలా.. వద్దా.. అనేది జులై ఆఖరులోగా తేల్చిచెప్పాలని కేంద్ర విద్యుత్‌శాఖ కొత్త మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ రాష్ట్ర విద్యుత్‌శాఖకు సూచించారు. దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్కేంద్రాల నిర్మాణంపై ఆయన తాజాగా దిల్లీలో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రామగుండంలో ఎన్టీపీసీ నిర్మించే కొత్తప్లాంటు గురించి లోతుగా చర్చ జరిగింది. వాస్తవానికి ఈ ప్లాంటు ఎన్టీపీసీ నిర్మించే కొత్తవాటి జాబితాలో తొలుత లేదు. ఉమ్మడి ఏపీ విభజన చట్టం ప్రకారం 4 వేల మెగావాట్ల ప్లాంటును తెలంగాణ కోసం ప్రత్యేకంగా నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే 1,600 మెగావాట్ల ప్లాంటును 'తెలంగాణ విద్యుత్కేంద్రం' పేరుతో రామగుండంలో ఎన్టీపీసీ నిర్మించింది. దీన్నుంచి రోజుకు 3 కోట్ల యూనిట్ల కరెంటును తెలంగాణ సరఫరా చేస్తోంది. మిగిలిన 2,400 మెగావాట్ల ప్లాంటును కూడా నిర్మించనున్నామని, దీన్నుంచి 'విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ)' చేసుకుంటారా.. లేదా.. చెప్పాలని గతంలో ఎన్టీపీసీ తెలంగాణ విద్యుత్‌శాఖకు లేఖ రాసింది. దీనిపై



రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నతాధికారులతో ఇటీవల చర్చించింది. ఎన్టీపీసీ కొత్తగా నిర్మించే ప్లాంటు వ్యయం అధికంగా ఉంటుందని, అక్కడ కరెంటు ఉత్పత్తి ప్రారంభమయ్యే సరికి మరో నాలుగైదేళ్లు పడుతుందని, అప్పటికి తెలంగాణలో దాని అవసరం పెద్దగా ఉండదని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్‌శాఖ అధికారులు నివేదించారు. 2030-31 నాటికి తెలంగాణకు 14 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ అవసరమనిమిగతా 2 పేజీలో






# పట్టాలెక్కని ప్రాజెక్టులు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

వికారాబాద్–కృష్ణా వయా కొడంగల్ 122 కి.మీ. మేర కొత్త రైలు మార్గం ప్రాజెక్టుకు 2010 జూన్‌లో సర్వే మంజూరైంది. దీని నిర్మాణానికి రూ.787 కోట్లు ఖర్చవుతుందంటూ అంచనా వేశారు. 2012 మార్చిలో రైల్వేబోర్డుకు ఈ మేరకు నివేదిక ఇచ్చారు. 2023 సెప్టెంబరు 8న తుది సర్వే మంజూరైంది. ఈలోగా ప్రాజెక్టు ప్రాథమిక అంచనా వ్యయం రూ.2,196 కోట్లకు చేరింది. తుది సర్వే మంజూరై 9 నెలలు దాటినా పనులు మొదలవలేదు. గోవా వెళ్లేందుకు ఇది దగ్గరిదారి అవుతుంది. శంషాబాద్–విజయవాడ సెమీ హైస్పీడ్ కారిడార్ సర్వేకు రైల్వేబోర్డు గతేడాది ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు నిర్మాణమైతే గంటకు 220 కి.మీ.గరిష్ఠ వేగంతో రైళ్లు ప్రయాణించే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి పెట్ (ప్రిలిమినరీ ఇంజినీరింగ్ అండ్ ట్రాఫిక్) సర్వే ఏడాదిగా జరుగుతోంది. ప్రాజెక్టు కార్యరూపం దాలిస్తే హైదరాబాద్–విజయవాడ మధ్య దూరం తగ్గుతుంది. కరీంనగర్–హసన్‌పర్తి 62 కి.మీ. కొత్త రైలు మార్గం సర్వే 2011లో మంజూరైతే రైల్వేబోర్డుకు నివేదిక 2013లో చేరింది. అప్పుడు అంచనా వ్యయం రూ.464 కోట్లు. ఆలస్యంతో రూ.1,116 కోట్లకు చేరింది. దిల్లీ, విజయవాడ వైపు వెళ్లే రైళ్లతో రద్దీగా ఉండే సికింద్రాబాద్–కాజీపేట మార్గంలో ప్రస్తుతం రెండు లైన్లే ఉన్నాయి. 85.48 కి.మీ. మేర మూడో లైను నిర్మిస్తే రాకపోకలు సులభమై రైళ్ల వేగం పెరుగుతుంది. మూడో లైనుకు 2014లో సర్వే మంజూరైతే 2018లో రైల్వేబోర్డుకు ప్రాథమిక సర్వే నివేదికను సమర్పించారు. ఎఫ్ఎల్ఎస్ ప్రాజెక్టులు ఇలా.. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి తుది సర్వే పూర్తి చేసి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వేబోర్డుకు సమర్పించాలి. బోర్డు పచ్చజెండా ఊపితే కేంద్ర బడ్జెట్‌లో రైల్వేశాఖ ఆ ప్రాజెక్టుల్ని చేర్చి నిధులు కేటాయిస్తుంది. రాష్ట్రానికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వేల్లో– కొత్త లైన్లతోపాటు అదనపు లైన్ల మార్గాలూ ఉన్నాయి. మొదలవ్వని రీజనల్ రింగ్ రైల్ సర్వే! రీజనల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా 'రీజనల్ రింగ్ రైల్ లైన్'ను నిర్మించనున్నట్లు కేంద్రం గతేడాది ప్రకటించింది. తుది సర్వే మంజూరు చేసి రూ.14 కోట్లు కేటాయించింది. ఇప్పటివరకు సర్వే మొదలేకాలేదు. పైసా ఖర్చు చేయలేదు. 564 కి.మీ. ప్రతిపాదిత రైలు మార్గం ప్రాథమిక అంచనా వ్యయం రూ.12,408 కోట్లు.

# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కాల్సిందే

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కాల్సిందేనని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని న్యాయవాదులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ట్రైబ్యునల్ తీర్పు వచ్చేవరకు 50 శాతం వాటా కోసం ప్రయత్నించాలన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి సుప్రీంకోర్టు, ట్రైబ్యునళ్ల ముందు ఉన్న అంశాలపై సీనియర్ న్యాయవాదులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఇందులో సీనియర్ న్యాయవాదులు వైద్యనాథన్, రవీందర్‌రావు, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శ్రీశైలం, నాగార్జునసాగర్ కాంపోనెంట్లను కృష్ణా బోర్డుకు అప్పగించేది లేదని పునరుద్ఘాటించారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసినట్లు తెలిపారు. కృష్ణా జలాల సాధనలో ప్రజాప్రయోజనాలే కీలకమని.. దీనికి అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ముందున్న ట్రైబ్యునల్ అవార్డు అంశాన్ని మహారాష్ట్ర, కర్ణాటకలతో చర్చల ద్వారా పరిష్కరించుకోవడం మేలని సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి.. మహారాష్ట్ర, కర్ణాటకలతో చర్చలు జరిపేందుకు నీటిపారుదల శాఖకు అనుమతి ఇచ్చారు.

# కేసీఆర్‌కు న్యాయవ్యవస్థపై నమ్మకం లేనట్లుంది

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

'విద్యుత్ కొనుగోళ్ల అంశంపై జ్యుడిషియల్ విచారణకు రాబోమని ఎవరైనా అంటే వారి గురించి న్యాయవ్యవస్థ చూసుకుంటుంది. జస్టిస్ నరసింహారెడ్డి అనుభవం కలిగిన వారు. నేను చెప్పిందే వేదం, శాసనం.. విచారణకు హాజరుకాము అని కేసీఆర్ అంటున్నారంటే ఆయనకు న్యాయవ్యవస్థపై నమ్మకం లేదని భావిస్తున్నాం. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని, ఆ తర్వాత మాకు సంబంధం ఉండదు. ఎలా విచారిస్తారు, ఎవరిని పిలుస్తారు అనేది మాకు తెలియదు" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తూటికుంట్లలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ కొనుగోళ్ల అంశంపై విచారణ కమిషన్ ముందు హాజరు కానని మాజీ సీఎం కేసీఆర్ చెప్తున్నారని విలేకరులు ప్రస్తావించగా భట్టివిక్రమార్క సమాధానమిస్తూ ఎవరు హాజరు కాకపోయినా న్యాయవ్యవస్థ చూసుకుంటుందన్నారు. ఇంకా మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ జరిపించాలని అడిగింది భారాస ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డే అని చెప్పారు. మా ప్రభుత్వం ఏర్పడగానే విద్యుత్తుకు సంబంధించి వాస్తవ పరిస్థితుల్ని వివరిస్తూ అసెంబ్లీలో శ్వేత పత్రంపై చర్చ పెట్టామన్నారు. సభలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్ల అంశంపై న్యాయవిచారణ జరపాలని పదే పదే కోరారని, వెంటనే సభా నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయవిచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. కక్షసాధింపు ధోరణితో జ్యుడిషియల్ విచారణ చేస్తున్నారని ఎవరైనా మాట్లాడితే వారిది అవగాహన రాహిత్యంగా భావిస్తున్నట్లు చెప్పారు. న్యాయవిచారణ జరగాలని మాజీ మంత్రే కోరగా మరోవైపు ఆ పార్టీ నేతలే కక్షసాధింపు ధోరణి అంటున్నారు.. వారిలో వారికే కక్షసాధింపులు ఉన్నాయేమో ఎవరికి తెలుసు అని ఎద్దేవా చేశారు. ఇందిరా గాంధీ లాంటి మహానేతలే విచారణ కమిషన్ల ముందు హాజరయ్యారని గుర్తుచేశారు.

### విద్యుత్ సమస్యలపై గ్రామసభలు..

రాష్ట్రంలో సంపూర్ణ పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎవరికి ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు 1912 నంబర్‌కు ఉచితంగా ఫోన్ చేయవచ్చన్నారు. సమావేశంలో ఆయన వెంట పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిశోర్‌కుమార్, మధిర నియోజకవర్గ నాయకులు గాలి దుర్గారావు, సూరంశెట్టి కిశోర్, జడ్పీటీసీ సభ్యుడు మోదుగు సుధీర్‌బాబు తదితరులు

# వార్డెన్ పోస్టులకు 24 నుంచి పరీక్షలు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, చిన్నారుల సంక్షేమ వసతి గృహాల్లో 581 వసతిగృహ సంక్షేమాధికారులు, వార్డెన్లు, మాట్రన్, లేడీ సూపర్‌వైజర్ పోస్టులకు (ఉద్యోగ ప్రకటన నం.25/2022) ఈ నెల 24 నుంచి 29 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పేపర్–1 (జనరల్ స్టడీస్), మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఈడీ స్థాయిలో విద్యపై పేపర్–2 ఉంటుందని తెలిపింది. దివ్యాంగ వసతి గృహాల్లో పోస్టులకు పేపర్–2 పరీక్షలో డిప్లొమా స్పెషల్ ఎడ్యుకేషన్ (దృష్టిలోపం, వినికిడి లోపం) సబ్జెక్టుపై ప్రశ్నలు ఉంటాయని వివరించింది. అభ్యర్థులు పరీక్ష తేదీకి మూడు రోజుల ముందు కమిషన్ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. హాల్‌టికెట్‌పై గత మూడు నెలల్లో తీసుకున్న పాస్‌పోర్టు ఫొటో అంటించాలని, హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఒరిజినల్) తీసుకురావాలని స్పష్టం చేసింది.

# సిట్ చేతికి సాంకేతిక ఆధారాలు!

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)లో చట్టవిరుద్ధంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ దందాపై సాంకేతిక ఆధారాలు సేకరిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) కీలక ఆధారాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ కొండాపూర్‌లోని కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌కార్యాలయంలో తనిఖీలు చేసిన సిట్.. 3 సర్వర్లు, హార్డ్‌డిస్క్‌లతోపాటు 5 మాక్ మినీ డివైజ్‌లను జప్తు చేసింది. ఎస్ఐబీలో ఫోన్‌ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ సంస్థే సమకూర్చింది. దీంతో ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించిన యాక్సెస్ లాగ్స్, సెర్చ్ లాగ్స్ కోసం సంస్థ డైరెక్టర్ బూసి పాల్‌రవికుమార్‌కు నోటీసులు ఇచ్చిన సిట్.. ఆయన నుంచి సమాచారం సేకరించింది. ఈక్రమంలోనే ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి కీలక ఆధారాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. ఆయనతో మేజిస్ట్రేట్ ముందు 160 సీఆర్పీసీ కింద వాంగ్మూలం ఇప్పించింది. ఆ సంస్థ సీనియర్ మేనేజర్ రాగి అనంతచారి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఓలేటి సీతారామశ్రీనివాస్‌ల నుంచి సైతం వాంగ్మూలాలు సేకరించింది. ల్యాబ్స్‌లో జప్తు చేసిన పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించి విశ్లేషించే పనిలో నిమగ్నమైంది.

### టెలికాం కంపెనీలకు నోటీసులు

సాధారణంగా సంఘవిద్రోహ శక్తులు, కరడుగట్టిన నేరస్థుల ఫోన్లను ట్యాప్ చేసేందుకు మాత్రమే టెలికాం కంపెనీలు అనుమతి ఇస్తుంటాయి. అందుకు రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఆమోదం తప్పనిసరి. అయితే ప్రభాకర్‌రావు బృందం చట్టవిరుద్ధంగా భారాస రాజకీయ ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు గుర్తించిన సిట్.. దీనిపై సాంకేతిక ఆధారాల సేకరణకు టెలికాం కంపెనీల నోడల్ అధికారులకు 91 సీఆర్పీసీ నోటీసులు జారీచేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (డీవోటీ)కి సైతం నోటీసులు ఇచ్చింది. వారి నుంచి కీలక సమాచారం లభ్యమైనట్లు తెలుస్తోంది.

### పోలీసుల వాంగ్మూలాలతో..

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గతేడాది ఆగస్టు నుంచి నవంబరు చివరి నాటికి సుమారు 1200 సెల్‌ఫోన్లను ట్యాప్ చేసినట్లు దర్యాప్తు బృందం ఇప్పటికే గుర్తించింది. ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు, కీలక నిందితుడు ప్రణీత్‌రావు ఆదేశాలతో తాను 60–70 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు దర్యాప్తు బృందానికి ఓ సీఐ ఇప్పటికే వాంగ్మూలమిచ్చారు. అందులో సిద్దిపేటలో భారాసకు వ్యతిరేకంగా పనిచేసిన చక్రధర్‌గౌడ్‌తోపాటు విశ్రాంత ఇన్‌స్పెక్టర్ దాసరి భూమయ్య తదితరుల సెల్‌ఫోన్ సంభాషణలను విన్నట్లు వెల్లడించారు. అలానే ఎస్ఐబీతోపాటు టాస్క్‌ఫోర్స్‌ల్లో క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది పలువురు ప్రభాకర్‌రావు బృందం నిర్వాకాలపై వాంగ్మూలాలు ఇస్తుండటంతో నిందితుల చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది.

# మేడిగడ్డలో భారీగా ఇసుక పూడిక

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ మునక ప్రాంతంలో 92.77 లక్షల టన్నుల ఇసుక పూడికను తీయనున్నారు. దీనికోసం తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) 14 బ్లాక్‌లను గుర్తించింది. ఆయా ప్రాంతాల్లో ఇసుకను తవ్వి తీసి విక్రయించనుంది. ముంపు ప్రాంతంలోని ఇసుకను తీసి స్టాక్‌యార్డుల వరకు తరలించడం, ఆ తర్వాత లారీల్లో లోడింగ్ చేసేందుకు గుత్తేదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం టెండర్లను ఆహ్వానించింది. ఇసుకపూడిక తీయడం ద్వారా బ్యారేజీలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని టీజీఎండీసీ పేర్కొంది.

### బిడ్ల దాఖలుకు వారం రోజుల గడువు...

మేడిగడ్డ బ్యారేజీని నిర్మించిన తర్వాత ప్రాజెక్టులోకి గోదావరి నీళ్లతో పాటు పెద్దఎత్తున ఇసుక వచ్చి చేరింది. 14 బ్లాక్‌లలో 92,77,343 టన్నుల ఇసుక ఉన్నట్లు టీజీఎండీసీ గుర్తించింది. భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజీ కుడి వైపు మహదేవపూర్ మండలం సూరారం, కుంట్లం గ్రామాల పరిధిలో ఉన్న ముంపు ప్రాంతాల నుంచి ఇసుక తీయాలని నిర్ణయించి ఆయా బ్లాక్‌లకు విడివిడిగా టెండర్లు ఆహ్వానించింది. బిడ్లను జూన్ 18 నుంచి 25 వరకు స్వీకరించనున్నట్లు టెండర్లలో స్పష్టంచేసింది. సాంకేతిక బిడ్లను 26న, ఆర్థిక బిడ్లను జులై 3న తెరవాలని నిర్ణయించింది. టెండర్లలో అర్హతల ఆధారంగా గుత్తేదారులను ఎంపిక చేయనున్నట్లు టీజీఎండీసీ వర్గాలు తెలిపాయి. ఇసుక తీయనున్న 14 బ్లాక్‌లు మేడిగడ్డ బ్యారేజీకి ఎగువన కిలోమీటరు నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. టెండర్లు పిలిచిన ప్రాంతాల వివరాలు ఇలా ఉన్నాయి.

# ఆగస్టులో 'ఫాక్స్‌కాన్' ఉత్పత్తులు షురూ!

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'హొన్ హాయ్ టెక్నాలజీ' గ్రూప్‌నకు చెందిన 'ఫాక్స్‌కాన్' సంస్థ రాష్ట్రంలో మరో రెండు నెలల్లో ఉత్పత్తులను ప్రారంభించనుంది. రూ.1,200 కోట్ల పెట్టుబడులతో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగర కలాన్‌లో నెలకొల్పుతున్న ఉత్పత్తుల ప్లాంట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టులోనే ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను తెలంగాణలో ప్రారంభించేందుకు సంస్థ అన్ని రకాలుగా సన్నద్ధమవుతోందని పరిశ్రమల శాఖ వర్గాలు ధ్రువీకరించాయి. ఈ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా వచ్చే పదేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు లక్ష మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తొలి ఏడాదిలో సుమారు 25 వేల మంది ఉద్యోగావకాశాలు పొందుతారని తెలిపాయి. ప్రపంచంలోనే ఎలక్ట్రానిక్స్ పరికరాలను ఉత్పత్తి చేస్తున్న దిగ్గజ సంస్థల్లో 'ఫాక్స్‌కాన్' ఒకటి. అంతర్జాతీయంగా అనేక దేశాల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగ ముఖచిత్రాన్ని గుణాత్మకంగా మార్చిన ఘనత ఈ సంస్థ తొలి ఏడాదిలో సుమారు 25 వేల మంది ఉద్యోగావకాశాలు పొందుతారని తెలిపాయి. ప్రపంచంలోనే ఎలక్ట్రానిక్స్ పరికరాలను ఉత్పత్తి చేస్తున్న దిగ్గజ సంస్థల్లో 'ఫాక్స్‌కాన్' ఒకటి. అంతర్జాతీయంగా అనేక దేశాల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగ ముఖచిత్రాన్ని గుణాత్మకంగా మార్చిన ఘనత ఈ సంస్థ సొంతం.ం. ఇంతటి ప్రఖ్యాత సంస్థ నుంచి తొలి ఉత్పత్తులకు సమయం సమీపిస్తుండడం పట్ల పరిశ్రమ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తెలంగాణకు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని పరిశ్రమల శాఖ భావిస్తోంది. 'ఫాక్స్‌కాన్' ప్రతినిధులతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ.. సంస్థ పనులు వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.




అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూన్ 17,2024
హైదరాబాద్

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పితృ దినోత్సవ వేడుకలు ఘనంగా



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఈరోజు ఉదయం 11 గంటలకు అంతర్జాతీయ ఫాదర్స్ డే సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టి పెన్షనర్స్ అధ్యక్షులు టి.నరసింహ మరియు సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ మన ఆశలే తన ఆయువుగా, మన గెలిపే తన లక్ష్యంగా, మన జీవితాన్ని నిలబెట్టేటందుకు మన కోసం నిత్యం శ్రమించే నిస్వార్థ శ్రామికుడు మన తొలి స్నేహితుడు నానేనని, తనలో ఎంత బాధ ఉన్నా ఎన్ని కష్టాలు ఉన్నా ముఖమున చిరునవ్వు నవ్వుతూ తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ కుటుంబం కోసం నిత్యం త్యాగం చేసే గొప్ప వ్యక్తి నాన్నని. నాన్న మనసు మంచు కైనా చల్లనైనదని, మనకు మంచి చెడుల గురించి తెలియజేసి నడక నేర్పే వాడే నాన్నని, అలాంటి నాన్నని ప్రేమించండి ఎందుకంటే మీ ముఖంలో చిరునవ్వు చూడడం కోసం తన సర్వాస్ని త్యాగం చేసేవాడే కన్నతండ్రిని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, పెన్షన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్,%ఖ% పంతులు నాయక్, రాపోలు నిరంజన్ ,భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, బత్తుల అమర్ వైయస్ కరుణాకర్, డాన్స్ మాస్టర్ క్రాంతి, కరాటే మాస్టర్ శ్రీను, సింగర్ నల్ల నరసింహ, రాక్ స్టార్ రమేష్ ,డైరెక్టర్ వాసు, పులి కంటి భాస్కర్ ,లింగయ్య, యాదగిరి ,పెద్దలు ,చారి, శ్రీనివాసులు, బుచ్చయ్య, రాములు, జగదీష్, రాజకుమార్ ,డాన్స్ మాస్టర్ జగన్, బన్నీ, కెన్ని ,తపస్విని, సాయిప్రసాద్, అమ్ములు, వర్షిత, గౌతమి ,గణేష్, క్రీడాకారులు కళాకారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల:మండల కేంద్రంలో దారుణ హత్య



అక్షర విజేత / గద్వాల బ్యూరో
గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండల కేంద్రంలో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. సంబంధిత వివరాల ప్రకారం కర్నూల్‌కు చెందిన దేవేందర్ కు ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన మహేశ్వరి తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. గొడవల కారణంగా మహేశ్వరి తల్లి గారి దగ్గర పుట్టింట్లో ఉంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఉండవల్లిలోనే అత్తగారింటికి దేవేందర్ రాగా గొడవ జరిగి హత్యకు దారితీసినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి కేసు నమోదు చేసుకొని చేరుకొని క్లూస్ టీమ్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

## బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గా ఏర్పాట్లు పరిశీలన



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గా వద్ద ఏర్పాట్లు ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజిముద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహతలి సిబ్బందితో పరిశీలించారు. ప్రార్థన కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా పరిసరాలను మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. పార్కింగ్ కోసం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ దస్తగిరి, ఇలియాస్ పటేల్ పాల్గొన్నారు.

# పీఏలే ఎమ్మెల్యేలైనా

**వారు చెప్పిందే వేదం**

**ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం**

**ఈ విషయం ఎమ్మెల్యే కి కనబడటం లేదా**



అక్షర విజేత కామరెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి కాంగ్రెస్ లో ముసలం మొదలైంది పార్టీకి కంచుకోటగా నిలుస్తున్న ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లోక్సభ ఎన్నికల్లో ఓట్లు తగ్గడంపై ఆ పార్టీకి చెందిన జడ్పీ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి నిరసనగలం విప్పారు అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే మదన్ మోహన్ పీఏల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు రామారెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు ఎంపీ ఎన్నికలు ఓట్లు తగ్గడంపై చర్చించారు రామారెడ్డి మండలంలోని ఎంపీ ఎన్నికల్లో ఓట్లు తగ్గడానికి గల కారణాలపై మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే మదన్ మోహన్ పీఏల పెత్తనం ఎక్కువ అయిందని ఆరోపించారు ఎమ్మెల్యే ఎన్నికల్లో నియోజకవర్గంలో 24 వేల ఓట్ల మెజార్టీ వస్తే ఎంపీ ఎన్నికల్లో 16 వేల మేజార్టీ తగ్గిపోవడానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలను గుర్తించకపోవడం వల్లే పార్టీకి నష్టం జరిగిందని విశేషించారు మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించే విషయంలో పార్టీ స్థానిక నేతలను పట్టించుకోలేదని మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి ఆరోపించారు పార్టీ కోసం కష్టపడ్డ వారిని నిర్లక్ష్యం చేయడం వల్ల నష్టం జరిగిందని దీనిపై నాయకులు స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు తాము పార్టీ కోసం పని చేస్తుంటే తమను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బలం పెరగాల్సింది పోయి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే పక్షాలన జరగాలని పార్టీ కోసం పనిచేసిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు తమ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం లేదన్నారు నియోజకవర్గంలో పార్టీని బతికించుకునేందుకు తమ ఆరాటం అన్నారు పార్టీ కోసం పనిచేసిన వారికే న్యాయం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పై ఉందని మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన జాజాల సురేందర్ విజయం సాధించారు ఆయన 2019 పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరిపోయారు తుది ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జిగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి వివరించారు అయితే ఎంపీగా తాను ఓడిపోవడానికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పార్టీ వీడడమే కారణమని భావించిన మదన్ మోహన్ ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంపై దృష్టి పెట్టారు తాను ఎమ్మెల్యేగా పోటీ చేసి సురేందర్ ను ఓడిస్తానని శబ్దం చేశారు కాంగ్రెస్ పార్టీలో సుభాష్ రెడ్డి మదన్ మోహన్ వర్గాలకు పార్టీ శ్రేణులు విడిపోయి పోటాపోటీగా కార్యక్రమాలు చేశారు ఎమ్మెల్యే టికెట్ కోసం ఇరువు వర్గ తీవ్రంగా ప్రయత్నించారు మదన్ మోహన్ ఢిల్లీ స్థాయి నేతలతో ప్రయత్నించి టికెట్ పొంది ఎన్నికల్లో బరిలో నిలిచి ఘన విజయం సాధించారు టికెట్ ఆశించి భంగపడ్డ సుభాష్ రెడ్డి బిజెపిలో చేరి ఆ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు ఎమ్మెల్యే మదన్మోహన్ నియోజకవర్గం పై పట్టు సాధించే ప్రయత్నం చేశారు ఈ క్రమంలో రామారెడ్డి మండలానికి చెందిన పార్టీ జడ్పీ ఫోర్ లీడర్ మోహన్ రెడ్డి తో పాటు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులతో ఎమ్మెల్యే కు విభేదాలు పెరిగినట్టు తెలుస్తుంది తమతో పాటు తమ వర్గాన్ని ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదంటూ వారు బసటగా ఆరోపిస్తున్నారు అందులో భాగంగానే సమావేశం ఏర్పాటు చేసుకొని తిరుగుబాటు వారం వినిపించారు తమ పార్టీని కాపాడుకునేందుకే మాట్లాడుతున్నామని చెబుతుండడం గమనార్హం

## దేవరకొండ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు జరిగే కార్యక్రమాలు నిర్వహించడమే డాన్ టు డస్క్ ముఖ్య ఉద్దేశమని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ నాలం ఆండాల్ అన్నారు. దేవరకొండ పట్టణంలో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు గొడుగులు, విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్, ప్రభుత్వ పాఠశాలలకు వాటర్ ట్యాంక్ అందించారు. పేదల కోసం పని చేసి వారి మన్ననలను పొందాలని అన్నారు.

## ప్రజలు ఇచ్చిన మెజార్టీలు బాధ్యతను మరింత పెంచాయి: ప్రత్తిపాటి

**ప్రత్తిపాటిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని**



అక్షర విజేత చిలకలూరిపేట
ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అద్భుత విజయం, భారీ ఆధిక్యాలు తమపై బాధ్యత మరింత పెంచాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. చరిత్రలో కనివినీ ఎరగని సీట్లు కట్టబెట్టడం ద్వారా వైకాపాతో వారు ఎంతగా విసిగిపోయారో, ఎంతబలంగా మార్పు కోరుకున్నారో తెలియజేశారన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు వేగం, ప్రజల ఆకాంక్షలను అందుకోవడమే తమ ముందున్న లక్ష్యమన్నారు ప్రత్తిపాటి. తెలుగుదేశం పార్టీ జోన్-2 సమన్వయకర్తగా ఉన్న ప్రత్తిపాటిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదివారం కలిశారు. చిలకలూరిపేట పండరీపురంలోని ఆయన నివాసానికి వచ్చిన ప్రభాకర్ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని చింతమనేని ప్రభాకర్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించి ప్రత్తిపాటి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, స్థానిక సమస్యల పరిష్కారం విషయంలో సత్వర స్పందనలే తమ ముందున్న లక్ష్యాలన్నారు. ఈ విషయంలో అధికార యంత్రాంగాన్ని కూడా గత వాసనలు మొత్తం వదిలించి పరుగులు పెట్టించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు మార్గదర్శకులు ఉండాల్సిన బాధ్యత కూడా తమపై ఉందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగానే చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పల్నాడు జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు ప్రత్తిపాటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఏపీయూడబ్ల్యూజే పల్నాడు ఎగ్జిక్యూటివ్ మెంబర్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక పాత్రికేయుల కార్యాలయంలో శనివారం సాయంత్రం సీనియర్ పాత్రికేయులు ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ విశాలాంధ్ర నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ అల్లాబక్ష జన్మదినాన్ని పురస్కరించుకొని పాత్రికేయుల మిత్రుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ముందుగా సీనియర్ పాత్రికేయులు షేక్ అల్లాబక్షు ను దుశాలువాతో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి, ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ దరియావలి లు ఇరువురు దుశాలువాతో ఆయనను సత్కరించి కేక్ కట్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షేక్ అల్లాబక్ష విలేఖరి వృత్తిలో దాదాపు నాలుగు దశాబ్దాల నుండి కొనసాగుతున్నాడని అతను అక్షరం అంటే ప్రాణం ఇస్తాడని అతను కథనాలు చాలా బాగుంటాయని అతను నిజాయితీగా జర్నలిజం పట్ల అంకిత భావంతో నిరంతర విద్యార్థి వలే ఉంటాడని ఆయన పుట్టినరోజు వేడుకల్ని సన్నిహితుల మధ్య ఇలాగే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, పాత్రికేయులు రావిపాటి రాజా, టిడిపి నాయకులు గుంజి వీరాంజనేయులు, సుబ్రహ్మణ్యం, ఇమ్రాన్, దేవరకొండ నాగేశ్వరావు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు
ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, పాత్రికేయులు రావిపాటి రాజా, టిడిపి నాయకులు గుంజి వీరాంజనేయులు, సుబ్రహ్మణ్యం, ఇమ్రాన్, దేవరకొండ నాగేశ్వరావు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు



## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి పల్లా. నరసింహారెడ్డి




అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ సీపీఐ కార్యాలయంలో శనివారం పోలె వెంకటయ్య అధ్యక్షతన నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందువల్ల రైతులు దళారీల నుంచి మోసపోకుండా నాణ్యమైన విత్తనాలు ఎరువులు, మందులు అందించాలన్నారు. నకిలీల నుంచి రైతులను కాపాడాలని ప్రభుత్వ అధికారులను కోరారు. రుణమాఫీ వెంటనే చేయాలన్నారు.

## వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవీబాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్ ఆదివారము కల్లెక్ట్రేట్ కార్యాలయం నందు కలెక్టర్ ఛాంబర్ లో ఇప్పటివరకు పని చేసి బదిలీ పై వెళుతున్న సి. నారాయణ రెడ్డి నుండి నూతన కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోనే జన్మించి తన విద్యాభ్యాసం అంతా ఢిల్లీలో ఉన్న దయానంద విహార్ పబ్లిక్ స్కూల్లో చదివానని ,2009 సంవత్సరం నుండి 2013 సంవత్సరం వరకు ఐఐటి బీటెక్ త్రిబుల్ ఈ ఈ ఈ కోర్సు గౌహతిలో పూర్తి చేశానని, అలాగే 2017 నుండి 2019 వరకు జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు పూర్తి చేశానని, ఇండియాలో 88శాతం ర్యాంకు రావడం వలన మే 2018 నుండి జూలై 2019 వరకు అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశానని, జూలై 2019 నుండి అక్టోబర్ 2019 వరకు జల శక్తి మినిస్టరీ దగ్గర అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేసి ,9 ఫిబ్రవరి 2020 రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ గా పని చేసి పదోన్నతి పై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

వికారాబాద్ జిల్లా లో అన్ని రంగాలలో జిల్లా ను అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖ ల అధికారులు, ప్రజలు , ప్రజా ప్రతినిధులు అందరి సహకారం తోజిల్లా ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ గా పద్దోన్నతి కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రి కి , చీఫ్ సెక్రెటరి కి ఈ సందర్భంగా దన్యవాదాలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్ డి ఓ లు వాసుచంద్ర, శ్రీనివాసులు, అన్ని శాఖ ల అధికారులు, మీడియా ప్రతినిధులు , సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# వైకాపా శ్రేణుల్లో పవర్ ఫీవర్..!

**రేషన్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను మార్చాలనే ప్రచారాలు**

**ఇప్పటికే ప్రారంభమైన పవర్ మార్క్ రాజకీయాలు**



అక్షర విజేత,ప్యాపిలి:

అదును కోసం వేచి చూస్తున్న ప్రజలు సరైన సమయంలో సరైన తీర్పు ఇచ్చిన కారణంగా రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భంగా 2019 ఎన్నికల్లో 151 స్థానాలు గెలుచుకున్న వైసిపి కేవలం 11 స్థానాలకు పరిమితమైంది. అంటే రాష్ట్రంలో బలహీనమైన పార్టీగా వైసిపి అవతరించ డమే కాకుండా నియోజక వర్గాల స్థాయిలో ఆ పార్టీ బాగా బలహీన పడిందనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలోకి కూటమి వచ్చేసింది. ప్యాపిలి మండలంలో పవర్ అంటే ఏంటో చూపించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. దీంతో వైసిపి శ్రేణులకు కూటమి పవర్ భయం పట్టుకుందని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన కూటమి ముందుగా గ్రామీణ ప్రాంతాలలో బలంగా ఉన్న స్థానిక సంస్థలపై దృష్టి సారించింది. ఎక్కడికక్కడ మండల స్థాయి పదవులను కైవసం చేసుకునే దిశగా దృష్టి సారించినట్లు సమాచారం. ప్రధానంగా మండల పరిషత్ అధ్యక్షుల నుంచి రేషన్ షాపు డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వరకు తమకు అనుకూలమైన వారిని నిర్మించుకోవాలని ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు ఆలోచిస్తున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఇకపై ఎటువంటి కొత్త బిల్లులు మంజూరు చేయకూడదని కొందరు నాయకులు హుకుం జారీ చేసినట్లు సమాచారం..! అంతేకాకుండా గ్రామ పంచాయతీల స్థాయిలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను ప్రస్తుత పాలకమండలికి అనుకూలంగా ఉన్న వారిని తొలగించి కొత్తగా తమకు అనుకూలమైన వారిని నియమించుకోవడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయత సమాచారం.అంతేకాకుండా వచ్చే నెల రేషన్ను కొత్త డీలర్లతోనే పంపిణీ చేసే విధంగా అందుకు సంబంధించిన డీడీలు చెల్లించే విధంగా నాయకులు ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తుంది. దీంతో మొన్నటిదాకా అధికారాన్ని అనుభవించిన వైసిపి నాయకులు కొందరు చేసిన ఓవరాక్షన్ ఫలితంగా ఎదురయ్యే రియాక్షన్ తట్టుకోలేక అజ్ఞాతంలోకి కూడా వెళ్లినట్టు సమాచారం. పవర్ చేతిలో ఉంది కదా అని అంగన్వాడి సెంటర్ల దగ్గర నుంచి అన్ని విభాగాల్లో పెత్తనం సాగించిన కొందరు వైసిపి నేతలు పవర్ లో ఉన్న కూటమి తాకిడిని తట్టుకోలేక ఏం చేయాలో దిక్కు తెలియని పరిస్థితుల్లో ఉన్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. దీనిని అలుసుగా చేసుకున్న ఎన్డీఏ కూటమికి సంబంధించిన నాయకులు వైసిపి ప్రభుత్వంలో వ్యక్తిగత కక్షల కారణంగా ఇబ్బంది పడిన వారందరినీ తెరమీదకు తెచ్చి ఏదో ఒక విధంగా ప్రతి కార్యకర్తలను తీర్చుకునే విధంగా ముందుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్టు పరిస్థితిని బట్టి అర్థమవుతుందని పలువురు అంటున్నారు. కొత్తగా అధికారం చేపట్టిన ప్రభుత్వం తరఫున ఆయా పార్టీల నాయకులు ప్రతీకార చర్యలకు పూనుకోకుండా ఆయా పార్టీల అధినేతలు సంయమనం పాటించేలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

**ప్రారంభమైన పవర్ మార్క్..!**

రాజకీయాలు ప్రభుత్వం మారడంతో కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం తరఫున పవర్ మార్పు రాజకీయాలు చేసేందుకు పలువురు పూనుకుంటున్నట్టు తెలుస్తుంది. గత ప్రభుత్వంలో బలహీనంగా ఉన్న వారి భూములను లాక్కున్న సందర్భాలు లేకపోలేదని పలువురు అంటున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు, విలువైన స్థలాలలో పాగా వేసి కబ్జా చేసిన సందర్భాలు దండిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు వైసీపీ పార్టీలో కొందరు కీలక పాత్ర పోషించిన బడాబాబుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని, మండలంలో పనులు చేయకుండానే అధికారాన్ని అడ్డం పెట్టుకొని బిల్లులు చేసి ప్రభుత్వ సొమ్ము దోచుకున్న దొంగలు బయటపడితే పరిస్థితి ఏంటో అని అర్థం కాక సతమతమైపోతున్నారని సమాచారం...!

## బీఫార్మసీ అమ్మాయి హాస్టల్ ఫీజుకై దాతల సహకారంతో విద్యా ఫౌండేషన్ సహాయం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండలం లోని ఆర్నకొండ గ్రామంలో నివసిస్తున్న మ్యాకల ప్రవళిక బి ఫార్మసీ రెండవ సంవత్సరం చదువుతున్న అమ్మాయి తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో తన చదువుకు ఫ్రీ సీట్ వచ్చినా హాస్టల్ ఫీజు కొరకై విద్యా ఫౌండేషన్ వారిని సహాయాన్ని కోరింది.ఈ అమ్మాయికి తల్లిదండ్రులు ఇద్దరు స్వర్గస్తులై తాత నానమ్మ వద్ద ఉంటుంది.ఈ అమ్మాయి 10%ఒ% క్లాస్ కస్తూర్బా స్కూల్ లో 10 /10 %ఊా% సాధించింది ఇంటర్మీడియట్ లో 920 మార్కులు ఎంసెట్ లో పది వేల లోపు ర్యాంక్ తో %దీ% ఫార్మసీ లో ఫ్రీ సీటు వచ్చింది హాస్టల్ ఫీజు మాత్రం కట్టవలసి ఉంది. కానీ కట్టలేని పరిస్థితి ఉంది కాబట్టి సహాయం కొరకై విద్య ఫౌండషన్ సభ్యులు ఆర్నకొండకు వారింటికి వెళ్లి విచారించి వారు చెప్పినవి నిజమేనని నిర్ధారించి వారికి ఆర్థిక సహాయం చేయడానికి హామీ ఇవ్వడం జరిగింది. దాతల సహకారంతో 36,155 /- రూపాయలు సేకరించి ఆదివారం నాడు ఇచ్చారు.గత సంవత్సరం కూడా 35502 /- రూపాయలు ఫౌండేషన్ ద్వారా అందించామన్నారు. ఈ కార్యక్రమం లో విద్య ఫౌండేషన్ చైర్మన పచ్చునూరి తిరుపతి,అమ్మాయి వాళ్ళ బాబాయిరామకృష్ణ , పైడా మహేష్,కటుకం నారాయణ,తాటిపెల్లి శివ,మహేశుని మల్లేశం,సామల వెంకటేష్,వల్లాల జగన్,దాసరి మునిందర లు పాల్గొన్నారు.

# జీఓ 117 ను రద్దు చేయాలి.

**ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారం తగ్గించాలి.**

**యస్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ నాయక్**




అక్షర విజేత,ప్యాపిలి:

మండల యస్.టి.యు ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో యస్టియు రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ కు యస్.టి.యు ప్యాపిలి మండల శాఖ పక్షాన శు భాకాంక్షలు తెలుపుతూ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశిస్తున్నామని, ప్రస్తుత విద్యా శాఖ మంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు జీవో 117 ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలను ఒకటి నుండీ ఐదవ తరగతి వరకు కొనసాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతులు కొనసాగించడం వల్ల చదువు మధ్యలో మానివేసే వారి సంఖ్య (డ్రాపౌట్ ల సంఖ్య) తగ్గుతుందని ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం అవుతుందని , పేద మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన ఉచిత విద్య అందుతుందని తెలిపారు. అదే విధంగా జీవో 117 రద్దు చేయడం వల్ల రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్యను తగ్గించేందుకు వీలవుతుందని మరియు ప్రతీ పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండడానికి అవకాశం ఏర్పడి విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని సూచించారు. యస్.టి.యు జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తున్న (వివిధ యాప్ ల పనులు, ఆన్లైన్ పనులు) వంటి బోధనేతర పనులనుండి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని, ఉపాధ్యాయులను కేవలం బోధనకు సంబందించిన పనులలో మాత్రమే నిమగ్నం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా చేయడం వల్ల విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని తద్వారా ప్రభుత్వ విద్యా రంగంలో మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. యస్ టి యు ప్యాపిలి మండల అధ్యక్షులు హాజి మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలను రెండుగా విభజించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలలో చేరే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని, పేద మధ్య తరగతి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున జీవో 117 ను రద్దు చేసి, గ్రామాలలోని పాటశాలలో ఒకటి నుండి ఐదు వరకు తరగతులను ఒకే చోట నిర్వహించేలా చేసి ప్రాథమిక పాఠశాల వ్యవస్థను మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ నాయక్, యస్ టి యు జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ చిన్నపరెడ్డి, యస్ టి యు ప్యాపిలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజి మస్తాన్ వలి,చంద్రమౌళి, గౌరవాధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా కౌన్సిలర్ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల అత్యంత ఆరాధ్య దైవమైన జాతర వేడుకలు..



అక్షర విజేత నేలకొండపల్లి

కూసుమంచి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు బంధుమిత్రుల ను ఆహ్వానించి ఇల్లు పరిసరాలను పరిశుభ్రంగా అందంగా అలంకరించారు ఆదివారం వేకువ జాము నుంచే ముక్కులు తీర్చుకునేందుకు ముస్తాబై నైవేద్య తీర్థప్రసాదాలు పిండి వంటలు తయారు చేసే ఉదయమే ఆడపడుచులు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపు గా బయలుదేరగా గుడి వరకు దారి పొడుగునా యువకులు పెద్దలు డమరుకం మంగళ వాయిద్యాలతో అబ్బబ్బ శరభ ఓలింగ నినాదాలు మార్మోగా కేరింతలు రకరకాల విన్యాసాలు చేస్తూ సందడిగా గంగమ్మ గుడి వరకు పాల్గొన్నారు తదుపరి అమ్మవారికి భక్తులు పూజలు చేస్తూ సకల జీవులను క్షేమంగా చూసి పాడిపంటలతో పశువు జీవాలను చల్లగా కాపాడు తల్లి అంటూ గంగమ్మ ని వేడుకుంటూ బోనాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నా రూ గంగమ్మ వేడుకతో గ్రామంలో ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపించింది ఈ కార్యక్రమంలో భారీ వీరభద్రం భారీ శ్రీను ఆడెపు వెంకటేష్ భారీ రమేష్ ఆడెపు రాజయ్య సతీష్ చెన్ను వెంకటరమణ బెల్లీ విరేష్ ఆడెపు లింగయ్య ఆడెపు పెద్ద వెంకన్న కుల పెద్దలు పాల్గొనడం జరిగింది



అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

సోమవారం జూన్ 17,2024

## సుధాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగరాజు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు వికారాబాద్ పట్టణంలోని సుధాకర్ రెడ్డి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



అక్షరవిజేత,కంగ్టి :

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల జీర్గి తండాకు చెందిన ఆప్తుడు నారాయణ కుమారుడి వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ..గుండెరావ్ పటేల్ మాజీ సర్పంచ్, జ్ఞానేశ్వర్ పాటిల్ రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్ రావును విమర్శించే అర్హత బి ఆర్ ఎస్ కు లేదు



అక్షర విజేత సిద్దిపేట

ఎంపీ రఘునందన్ రావును విమర్శించే అర్హత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని బీజేపీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. రఘునందన్ గాలి వాటంతో గెలవలేదని.. ప్రజలు దీవించి ఓట్లు వేస్తేనే గెలిచాడని అన్నారు. పార్లమెంట్ పరిధిలో ఆరు సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండి మూడో స్థానానికి దిగజారిపోయిన బిఆర్ఎస్.. బీజేపీని విమర్శించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.

## పెరుమళ్ళ వెంకటస్వామి పై దాడి చేసిన సుధాకర్ ని వెంటనే అరెస్టు చేయాలి





అక్షర విజేత చిన్నంబావి

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో జరిగిన దాడి విషయం తెలుసు కునేందుకు కుల అసమాన తల నిర్మూలన పోరాట సమితి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రతి నిధులు పెద్ద దగడ గ్రామానికి వెళ్లి బాధితు లను పరామర్శించి పూర్తి వివరాలను తెలుసు కోవడం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద దగడ గ్రామానికి చెందిన పెరుమాళ్ళ వెంకటస్వామి(మాల) తేదీ:15-06-2024 ఉదయం 9:30 గంటల సమయంలో పొలం దగ్గరికి నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన గావినికాడి సుధాకర్ (ఎర్రగొల్ల) అనే వ్యక్తి టీవీయస్ పై అదే దారిలో వెళ్లి పాత కక్షలు మనసులో పెట్టుకొని కుల%శీ% పేరుతో దూషిస్తూ అహంకారంతో అరె మాల లంజా కొడకా అని గొడ్డలితో దాడి చేశాడు.దీంతో స్పృహ తప్పి కింద పడిపోయిన వెంకటస్వామిని అటుగా వెళుతున్న జింకల కృష్ణయ్య,మంగలి శరత్ చూసి ఎందుకు కొడుతున్నావు అని అడ్డుకున్నారు.వారిని కూడా బుతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేశాడు.దీంతో వారు అక్కడి నుంచి వెళ్లి ఈ విషయాన్ని వాళ్ళ కుటుంబీకులకు సమాచారం తెలియజేయడం వలన వెంకటస్వామి బ్రతికాడు.ఉద్దేశపూర్వకంగానే గొడ్డలితో వెంకటస్వామిపై దాడి చేసిన నిందితునిపై (307) అటెంటు మర్డర్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుల అసమానతల నిర్మూల పోరాట సమితి,వనపర్తి జిల్లా కన్వీనర్ ఈరపాగా గోవిందు,సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సైదమ్మ,బాధితుడు పేరుమాళ వెంకటస్వామి, పెరుమాళ కమలమ్మ,కురుమూర్తి,వెంకటస్వామి,భరత్ కుమార్,శివశంకర్,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూల్లో విద్యాహక్కు చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో/నిజాంసాగర్

కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగ%శీ% భూమయ్య. బీకార్పొరేట్ స్కూల్లో విద్యా హక్కు చట్టాన్ని ఇంప్లిమెంటేషన్ చేయాలి పక్క రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ లో మరియు ఢిల్లీ రాష్ట్రాల విద్యార్థి ఇంప్లిమెంటేషన్ జరుగుతున్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు జరుపలేకపోతున్నారు లక్షల రూపాలను ఫీజులను వసూలు చేస్తూ డొనేషన్ రూపంలో కట్టించుకొని చదువుపించాలంటే మా పేద పిల్లలు చదివి చ లేక పోతున్నారు తల్లిదండ్రులు లక్షల రూపాయలు కట్టలేక సతమతం అవు తున్నారు కావున ప్రభుత్వం గవర్నమెంట్ స్కూల్ లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రభుత్వం చర్య తీసుకుని మెరుగైన విద్య చదువు కోసం తగు చర్యలు తీసుకోవాలి గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చిన హామీని కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పి 12000 స్కూల్ ఈ రాష్ట్ర లో ముగించారు గత ప్రభుత్వంలో కేజీ టు పీజీ ఎక్కడ అమలు చేశారు ఉన్న ఈ స్కూల్ ని ముగించారు కేసీఆర్ ఆ ఇ స్కూల్ లను పునర్నిర్మానం చేయాలి రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య పకడ్బందీగా ఉపాధ్యాయులు కొరత లేకుండా విద్యను అందించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం మరియు ఈనెల 19వ తేదీ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లోఎమ్మార్పీఎస్ టీ జి ముఖ్య కార్యకర్తలు సమావేశాలు జిల్లా స్థాయి నియోజకవర్గస్థాయి మండల స్థాయి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిజి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి వెండి యాదవ రావు మాదిగ మద్నూర్ అధ్యక్షులు శంకర్ మాదిగ జుక్కల్ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి మాదిగ పెద్ద కొడప్గాల్ మండల అధ్యక్ష?

## చిలకలూరిపేటకే గర్వకారణంగా తెలుగుతేజం కృష్ణతేజ: ప్రత్తిపాటి

### ఐఏఎస్ అధికారి కృష్ణతేజకు మాజీమంత్రి ప్రత్తిపాటి అభినందనలు



అక్షర విజేత చిలకలూరిపేట

జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం అందుకున్న తెలుగుతేజం, కేరళలో ఐఏఎస్ అధికారిగా పని చేస్తోన్న కృష్ణతేజ చిలకలూరిపేటకే గర్వకారణమన్నారు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చిత్తశుద్ధి, నిజాయతీ, అంకితభావంతో సివిల్ సర్వీసెస్‌లో అడుగు పెట్టిన రోజు నుంచి పుట్టినప్రాంతానికి మంచిపేరు తెస్తూనే ఉన్నారని కృష్ణతేజపై ప్రశంసల వర్షం కురిపించారాయన. తెలుగు ఐఏఎస్ అధికారి ఎంవీఆర్ కృష్ణతేజ జాతీయ బాలల రక్షణ కమిషన్ పురస్కారం అందుకోనుండడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కృష్ణతేజ ప్రస్తుతం త్రిస్సూర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్‌పై వ్యతిరేక పోరాటంలో భాగంగా బాలల హక్కుల రక్షణలో త్రిస్సూర్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారు. పాఠశాలలు, విద్యాసంస్థల పరిధిలో మాదకద్రవ్యాల ప్రభావం తగ్గించడం, అక్రమ రవాణను సమర్థంగా అడ్డుకోగలిగారు. ప్రభుత్వ యంత్రంగాల్ని మొత్తం సమన్వయ పరిచి ఆ విషయంలో తిస్సూర్‌ను దేశంలోనే ఆదర్శంగా నిలపడంతో ఆయనను ఈ పురస్కారం వరించింది. ఈ నెల 27వ తేదీన దిల్లీలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నిర్వహించే కార్యక్రమంలో ఆ పురస్కారం అందుకోనున్నారు కృష్ణతేజ. ఆయన ఆరేళ్ల క్రితం కేరళలో వరదలు బీభత్సం సృష్టించిన సమయంలో అలెప్పీ సబ్ కలెక్టర్‌గా తన అత్యుత్తమ పనితీరుతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆపరేషన్ కుట్టునాడు, ఐయామ్ ఫర్ అలెప్పీ కార్యక్రమాలతో వరద బాధితులకు అండగా నిలిచారు. కేరళ పర్యాటకశాఖ సంచాలకుడిగా విశేష కృషి చేశారన్నారు. అవినీతి, అక్రమార్కులను సమర్థంగా అణిచివేశారని ఈ సందర్భంగా ప్రశంసించారు ప్రత్తిపాటి పుల్లారావు.

## కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ బండి సంజయ్ ను ఢీల్లీ లోని గోమతి భవన్ నార్త్ బ్లాక్ లోని హెూం సహాయ శాఖ కార్యాలయంలో ఆదివారం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మోదీ 3.0 లో తెలంగాణ నుండి ఇద్దరికీ అవకాశం కల్పించినందుకు ప్రధాని మోదీ కి, పార్టీ పెద్దలకు ప్రతేక ధన్యవాదములు తెలపారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూన్ 17,2024

# రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలోని రైతువేదికలో రైతుల మండల స్థాయి విస్తృత సమావేశంలో జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకట రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పంట విత్తె సమయం ఆసన్నమైన సందర్భంలో నాణ్యమైన విత్తనాలు సబ్సిడీ రూపంలో అందేలా చూడాలనీ కోరారు అదేవిధంగా నకిలీ విత్తనాలను ఎప్పటికప్పుడు అరికట్టాలని,ధరణి సమస్యల్లో లోటుపాట్లను సవరించి రైతులకు కొత్త పాసుబుక్కులు వెంటనే మంజూరు చేయాలని తెల్పిన్నారు.ప్రభుత్వం పంట రుణాలను సకాలంలో అందించాలని,పూర్తి రుణమాఫీ చేయాలని, గతంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని, పంట భీమా చెల్లించి రైతు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లారైతు సంఘం నాయకులు నూనె. శేఖర్, మండల సంఘం నాయకులు గుర్రం రమణారెడ్డి, గుర్రం రవీందర్ సత్తు తిరుపతి , పెద్ది వీరేషం, నిట్టు శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, ధరవేణి మల్లేశం,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# వినియోగదారుల సంక్షేమం కోసం కృషి అభినందనీయం



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : మందుల నాణ్యత పై, వినియో గదారుల సంక్షేమం కోసం పల్లె పాడు దామోదర్ అమెరికాకు వెళ్లడం హర్షణీయమని వినియోగదారుల సంక్షేమ ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపా రు.దక్షిణాది రాష్ట్రాల విని యోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా. పల్లె పాడు దామోదర్ అమెరికా లోని రిచ్మండ్, డల్లాస్ ప్రాంతాల విదేశీ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా ఆయనకు నిజా మాబాద్ వినియోగ దారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, కొనతల సాయిరెడ్డి, బానోతు సందీప్ లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అమెరికాలోని డల్లాస్, రిచ్మండ్ లలో పల్లె పాడు దామోదర్ పలు సంక్షేమ కార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు, ముఖ్యంగా వినియోగదారుల వ్యవహారాల కు సంబంధించి, యూ స్ - ఎఫ్ డీ ఏ అధికారులను ఆయన కలువనున్నారు. యూస్-ఎఫ్ డీ ఏ ఔషదాల నాణ్యత పై అంతర్జాతీయ స్థాయిలో పలు దేశాలకు సూచనలు అందించే కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు.

# రామాయంపేట సిఐగా ఆసం వెంకట్ రాజాగౌడ్ నియామకం.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఆసం వెంకట్ రాజా గౌడ్ ఆదివారం రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. వెంకట్ రాజా గౌడ్ సంగారెడ్డి జోన్ ఎసిబి ఇన్స్పెక్టర్ గా పనిచేసి రామాయంపేటకు బదిలీపై రావడం జరిగింది. ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన బి వెంకటేష్ సి ఐ బదిలీపై ఐజి ఆఫీస్ మల్టీజోన్ 1 కి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నూతనంగా వచ్చిన సీఐ వెంకట్ రాజా గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టారు.

# రాజసింగ్ అరెస్ట్ ప్రభుత్వ పిరికిపంద చర్య.

మత ఘర్షణలు ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే.

అధికారపార్టీ కొమ్ముకాసేలా వ్యవహరిస్తున్న పోలీసులు.

దాడులకు పాల్పడ్డవారిని అరెస్టుచేయకుంటే బంద్ కొనసాగిస్తాం.

బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పంజా విజయ్ కుమార్.



అక్షర విజేత. మెదక్
మెదక్ జిల్లా లో గోవుల తరలింపును అడ్డుకున్న బీజేపీ ,అనుబంధ సంఘాల నేతలపై దాడులకు పాల్పడటాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నామని,కత్తిపోట్లు పొడిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి పంజా విజయ్ డిమాండ్ చేశారు.ఆదివారం బీజేపీ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మెదక్ లో హిందు,ముస్లిం వర్గాల మధ్య జరిగిన ఘటనను తీవ్రంగాఖండిస్తున్నామన్నారు.విషయం తెలుసుకోవడానికి మెదక్ పట్టణానికి విచేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ను హైదరాబాద్ లోనే అరెస్ట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు.మెదక్ ఎమ్మెల్యే మత ఘర్షణలు ప్రోత్సహిస్తున్నారని ,హిందువులపై దాడులకు పాల్పడిన ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే అనుచరులేనని ఆరోపించారు.గోవులను తరలిస్తున్నారనే సమాచారం తో బీజేపీ అనుబంధ సంఘాల నేతలు ప్రయత్నం చేశారు. తప్ప ఎలాంటి దాడులకు పాల్పడలేదన్నారు.బీజేపీ అనుబంధ సంఘాల నేతలను 50 మంది ముస్లిం సోదరులు దాడికి యత్నించారని ఆరోపించారు.ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇస్తే స్పందించలేదన్నారు.ఘటనను అదుపు చేయడంలో పోలీసులు వైఫల్యం చెందారని ఆరోపించారు.అధికార పార్టీకి కొమ్ము కాసేవిదంగా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు.

గోవులను కోయద్దు అని హైకోర్టు చెప్పిన అధికార పార్టీ కి చెందిన ముస్లింలకు సహకారంఅందిస్తున్నారన్నారు.

విషయం తెలుసుకుని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ లు నిరసన తెలిపితే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని ఆరోపించారు. అరెస్ట్ చేసిన బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మల్కాజిగిరి రౌడీయిజాన్ని ఎమ్మెల్యే మెదక్ లో చేస్తున్నారని ఆరోపించారు.

ఎమ్మెల్యే రోహిత్ దాడులను ప్రోత్సహిస్తున్నారన్నారు.

దాడుల్లో గాయపడ్డ బీజేపీ శ్రేణులను అక్కున చేర్చుకుంటాం.కేసులైన బీజేపీ శ్రేణులకు న్యాయపరంగా అండగా ఉంటామన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ లు రఘునందన్ రావు,ఈటెల రాజేందర్ లు పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారని అన్నారు.

ముస్లింల కంప్లీట్ ను మొదలు తీసుకొని హిందువులు ముందుగా ఇచ్చిన పిటిషన్ ను పోలీసులు పక్కకు పెట్టారని ఆరోపించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో మతకల్లోలాలు జరిగాయని, నేడు నరేంద్రమోదీ నాయకత్వంలో భారత దేశం ఎలాంటి మత కల్లోలాలు లేవన్నారు.హిందువులనే టార్గెట్గా పోలీసులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.అనంతరం భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాంమాట్లాడుతూగోవులను హత్యచేయొద్దని,హత్యచేసిన వారిని ముందస్తు అరెస్ట్ చేయాలని హైకోర్టు చెప్పిందన్నారు.మెదక్ లో జరిగిన ఘటనను భజరంగ్ దళ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

పోలీస్ వ్యవస్థ పూర్తిగా ఫెల్యూర్ అయిందన్నారు.

మెదక్ లో బాద్యులను అరెస్ట్ చేయకుంటే సీఎం ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.కత్తి పోట్లు జరిగితే సుమోటోగా కేసు నమోదు చేయాలి.కానీ పోలీసులు వన్ సైడ్ వ్యవహరించారని ఆరోపించారు.కత్తి పోట్లు పొడిచిన వారిని ఇంతవరకు అరెస్ట్ చేయలేదన్నారు.

రాత్రి వరకు అరెస్ట్ చేయకుంటే బంద్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా నరేందర్, విహెచ్పి సత్యనారాయణ,మల్కాజి సత్యనారాయణ,ముక్క సుధాకర్,ఉదయ్ కుమార్,జక్కుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండగ నేపద్యంలో ట్రాఫిక్ మళ్లింపు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బక్రీద్ పండుగ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కాకుండా దారి మళ్లింపు కార్యక్రమం చేప డుతున్నట్లు జిల్లా పోలీస్ కల్మేశ్వర్ సింగెనవర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఖిల్లా ఈద్గా, బోధన్ బస్టాండ్ ఈద్గా, పులాం గ్ ఈద్గాలలో, ముస్లీం సోద రులు ప్రార్ధనలు చేస్తారనీ పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ దారి మళ్లింపులు ఉంటాయని తెలిపారు. బోధన్ వైపు వెళ్లేవారు నగరంలోని ఆర్.టి.సి బస్ స్టాండ్ నుండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శివాజీ చౌక్, గంజ్, నిజాం కాలని మీదుగా అర్సాపల్లి నుండి బోధన్ కు వెళ్లాలి. హైదరాబాద్ నుండి బోధన్ వైపు వెళ్లేవారు మాదవనగర్ బై పాస్ నుండి కంఠేశ్వర్ బైపాస్, న్యూ కలెక్టరేటు ద్వారా అర్సావల్లి మీదుగా బోధనకు వెళ్లాల్సి ఉంటుంది. బోధన్ నుండి నిజామాబాద్ వచ్చేవారు అర్సవల్లి సర్కిల్ నుండి న్యూ కలెక్టరేటు మీదుగా కంఠేశ్వర్ బైపాస్, ఎన్.టి.ఆర్ సర్కిల్, ఆర్.టి.సి బస్ స్టాండ్ కు రావాలన్నారు.అందుకని నగర ప్రజలు సహకరించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బిజెపి మండల ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో రెండు రోజుల క్రితం మునిగడప ఆంజనేయులు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బీజేపీ మండల ఉపాధ్యక్షులు తాడూరి మహేశ్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి అర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్,లెంకల సురేష్, బి .స్వామి,అశోక్, రాజంగారి మహేష్,చిగురిపల్లి రవి, నితిన్, అక్కరం హరికృష్ణ, మునిగడప నరేష్, శార్ధని సాయి, కొండని శ్రీకాంత్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు ఈకేవైసీ తప్పనిసరి



అక్షరవిజేత, మధిర :
అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఈ కేవైసీ మరియు సేఫ్టీ చెక్ తప్పనిసరిగా చేయిం చుకోవాలని స్థానిక హెచ్పి గ్యాస్ఏజెన్సీస్ అధినేత దోసపాటి కళ్యాణి ఆదివారం తెలిపారు. గ్యాస్ ఏజెన్సీస్ మెకానిక్ లు మరియు డెలివరీ బాయ్స్ ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వ హిస్తున్నట్లు డీలర్ కళ్యాణి తెలిపారు. గతంలో ఈకేవైసి చేయిం చేందుకు ఇంకా అనేకమంది ఇలా ప్రతి గ్రామంలో చేయించవలసి ఉంది క్యాంపులు ఉన్నాయి. ఒక్కసారి చేయించినవారు మరల చేయవలసిన అవసరం లేదు, ఇది పూర్తిగా ఉచితంగా చేస్తున్నాము, ఎటువంటి రుసుము చెల్లించామునవసరం అందించింది.సురక్ష పైపు ఎక్స్పరి డేట్ అయిపోతే కొత్తది తీసుకోవాలి..

# పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : పద్మశాలి సంఘం తరప అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తామని పద్మశాలి సంఘం 25తర్ప నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు. ఆదివారం నగ రంలోని ఆనంద్ నగర్ లో గల పద్మశాలి సంఘం తర్ప 25 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భీమనాతి భూమయ్య,ప్రధాన కార్యదర్శి గా వైద్యం ప్రకాష్,కోశాధికారిగా శిరిగని రవీందర్, ఉపాధ్య క్షులుగా ఎంబరి గంగాధర్, కర్ణాల సుధాకర్, జాయింట్ సెక్రటరీలుగా బాసం పండరి, సాయినాథ్, ఆర్గనైజర్ గా సత్యనారాయణ,ప్రచార కార్య దర్శిగా భూమయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం 5 సంవత్సరాల పాటు కొనసా గనుంది. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

STAY CONNECTED
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

# సిద్దిపేట జిల్లాలో 17వ తేదీ నాడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

అక్షర విజేత సిద్దిపేట
ఈనెల 17 వ తేదీ సోమవారం నాడు బక్రీద్ పండగ ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఒక ప్రకటన తెలిపారు. 17 వ తేదీ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం లేనందున జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గ్రామస్తుల దాహం తీర్చిన ఎమ్మెల్యే



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం గైరాన్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని వంకరాయి తండా లో అచ్చంపేట ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకులు గత నెల బోరు వేయడంతో నీరు పడడం జరిగింది. ఆదివారం ఎమ్మెల్యే సహకారంతో గ్రామస్తులు,నాయకులు మోటర్ బిగించి వంకరయి తండా ప్రజల దాహం తీర్చారు. ఈ కార్యక్రమంలో చారకొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మి కింది బాల్ రాం గౌడ్,ఎస్పై రాజశేఖర్,మండల నాయకులు పానుగంటి అంజయ్య,నరసింహారెడ్డి,కోడల్ రెడ్డి,సందీప్ రెడ్డి,హరినాయక్,భాస్కర్ నాయక్,రూప్ సింగ్,శంకర్,హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు ప్రకాష్ రావుకు ఘన సన్మానం



అక్షర విజేత గజ్వేల్ :
స్వచ్ఛంద పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు ఎం ప్రకాష్ రావును గజ్వేల్ మహతి ఆడిటోరియంలో ఆదివారం సామాజిక కార్యకర్త బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పాములపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాకు విద్యాబుద్ధులు నేర్పిన మా గురువు ప్రకాష్ రావు అంటే మాకు ఎంతో అభిమానం అని,2002-2003 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ప్రకాష్ రావుకు శాలువాతో సత్కరించి చిత్ర పటాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివ కుమార్,రాజు,లక్ష్మి రెడ్డి, సీనియర్ నాగారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్‌లో యువకుడు ఆత్మహత్య



అక్షర విజేత. రామాయంపేట
మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన భాను ప్రసాద్ అనే యువకుడు ఆన్లైన్ లో బెట్టింగ్ చేసి ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బులలో 1,50,000 పోగొట్టుకున్నారు దీంతో మనస్థాపం చెందిన యువకుడు ఐదు రోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లో డబ్బులు పోగొట్టుకున్న ఒక యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన బంధువులు ఆసుపత్రికి తరలించగా హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ బాధితులకు అందజేత

## - సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు




అక్షర విజేత గజ్వేల్ :-
పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సిఈఐఆర్ టెక్నాలజీతో సహాయంతో ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించిన గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు. ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ వేముల గట్టు గ్రామానికి చెందిన కొండల్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం బైక్ పై వెళుతుండగా ఫోను ఎక్కడో పడిపోయింది,గజ్వేల్ పట్టణానికి చెందిన నిరుడు తిరుపతి ఆరుబయట పడుకున్నప్పుడు ఫోన్ మర్చిపోయినాడు ఇరువురు ఫోన్లు పోయినాయని పోలీస్ స్టేషన్ కు రాగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %షిషి.ఎవఅతీ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి,బ్లాక్ చేయడం జరిగింది. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని,ఈరోజు బాధితురాలికి ఫోన్ అందజేయడం జరిగింది. ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని,తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# కత్తిపోటుకు దారి తీసిన కత్తిపోటుకు గోవుల అక్రమ రవాణా.

**అడ్డుకున్న బీజేవైఎం కార్యకర్తను కత్తితో పొడిచిన దుండగులు..**

**మెదక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా బిజెపి, బిజెవైఎం, బజరంగ్దళ్, ఏబీవీపీ, కార్యకర్తల నిరసన.**

**పట్టణంలో 144 సెక్షన్, దుకాణాలు మూసివేసిన పోలీసులు.**



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం దాదాపు 40 గోవులను కబేలాలకు తరలిస్తుండగా మెదక్ పట్టణంలోని ఇందిరాపురి కాలనీలో గల మదర్సా వద్ద పలువురు బిజెపి, బీజేవైఎం, బజరంగ్దళ్, కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. వెంటనే పోలీసులు చేరుకొని ఇరు వర్గాలకు సర్ది చెప్పి మూగజీవాల ను కబేలాలకు తరలించేది లేదని చెప్పడం జరిగింది. అక్కడి నుంచి వెళ్లిపోయిన బిజెపి, బీజేవైఎం, బజరంగ్దళ్, కార్యకర్తలపై ఓ వర్గానికి చెందిన కొంతమంది గొడవకు దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు ఈ క్రమంలో పట్టణంలోని ఇరువర్గాల, కార్యకర్తలు రెండు మూడు చోట్ల గుంపులు గుంపులుగా చేరి గొడవకు దిగారు. అదే క్రమంలో బీజేవైఎం కు చెందిన భీమరి రాజు, అరుణ్ అనే కార్యకర్తలపై కత్తులతో దాడి చేశారని, దీంతో అతని పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికంగా ఉన్న రష్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు నిరసనగా పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద బిజెపి, బీజేవైఎం, బజరంగ్దళ్, ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో పోలీసులు వారికి నచ్చజెప్పి ధర్నా విరమింపజేసి పంపిస్తున్న తరుణంలో తిరిగి ఓ వర్గానికి చెందిన కొందరు వారిపై రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో రూరల్ సిఐ తో పాటు పలువురు పోలీసులకు సైతం గాయాలయ్యాయి. ఈ తరుణంలోనే రామాలయం పక్క నే ఉన్న ఆర్థోపెడిక్ ఆసుపత్రి ఎదుట గల కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నాలు చేశారు. మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి, డిఎస్పీలు, పరిస్థితిని దగ్గరుండి సద్దుమణిగించేందుకు ఇరు వర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ కార్యకర్తలు ఒక రోజు పట్టణంలో మరోచోట పరస్పర దాడులకు దిగారు. పలుచోట్ల పోలీసులు లాటి చార్జి చేసి పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో పోలీసులు, రాందాస్ చౌరస్తాలో కి బిజెపి శ్రేణులు చేరుకున్నారు. తమ కార్యకర్తలపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. దీంతో పట్టణంలో పోలీసులు వెంటనే 144 సెక్షన్ విధించి అల్లారులు చోటు చేసుకున్న సెంట్రల్ లలో దుకాణాలు మూసి వేయించారు ఈ విషయంపై పోలీసులు ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# నేడు బక్రీద్ ప్రత్యేక ప్రార్థన వేళలు

అక్షర విజేత,ప్యాపిలి:
మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పర్వదినాన్ని జరుపుకోనున్నారు. పట్టణంలోని కొత్త ఈద్గాలో సోమవారం ఉదయం 8 గంటలకు సామూహిక ప్రార్థనలు ప్రారంభం అవుతాయని ప్రభుత్వ సర్ ఖాజీ మహబూబ్ ఖాన్ తెలిపారు. 7-30 గంటలకు మహబూబ్ సుభాని కట్ట నుంచి సామూహికంగా తక్బీర్ పాఠీస్తూ ఈద్గాకు చేరుకోవాలని ఆయన అన్నారు. అలాగే మండల పరిధిలోని జలదుర్గంలో స్థానిక ఈద్గాలో ఉదయం 8:30 గంటలకు ఈద్ ప్రార్థనలు ప్రారంభం అవుతాయన్నారు. చిన్నపూదిళ్ల ఈద్గాలో ఉదయం 9 గంటలకు ఈదు నమాజు ప్రారంభం అవుతుందన్నారు.

# తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుని మృతి



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన బోదాసు గంగాధర్ తాడిచెట్టు పైనుండి పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే తాడి చెట్టు నుండి పడిన బోదాసు గంగాధర్ అనే గీతా కార్మికుడు శనివారం సాయంత్రం కల్లు గీత గీయడానికి వెళ్లి తాటి చెట్టు ఎక్కి అకస్మాత్తుగా కాలుజారి పడిపోవడం జరిగింది. దీంతో పక్కనే ఉన్న పంట పొలాల్లో ఉన్నవారు గమనించి కాలు జారి క్రిందపడి పోవడంతో బోదాసు గంగాధర్ అనే గీత కార్మికుడి తీవ్ర రక్తస్రావం జరగడమే కాకుండా, పక్కటెముకలు విరిగి పోవడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. బంధువుల సమాచారం మేరకు ఎయిర్ గట్ల మండల ఎస్సై ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు ప్రారంభించారు. బోదాసు గంగాధర్ తాడిచెట్టు పైనుండి పడి మృతి చెందడంతో ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం దిక్కు తోచని స్థితిలో నెలకొంది అని స్థానికులు పేర్కొంటున్నారు. మృతి చెందిన బోదాసు గంగాధర్ అనే గీతా కార్మికుడు వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని వెళ్ళదీసుకునేవాడని స్థానికులు పేర్కొంటున్నారు. తాళి చెట్టు పైనుండి పడి మృతి చెందిన బోదాసు గంగాధర్ అని గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వైభవంగా మహంకాలమ్మ వార్షికోత్సవం




కొండపాక జూన్16అక్షరవిజేత
మహాకాలమ్మ వార్షికోత్సవం ఆదివారం నాడు వేదపండితులు వైభవంగా నిర్వహించారు .మండల పరిధిలోని బందారం గ్రామంలో సుమారు 600 సంవత్సరాల క్రితం నిర్మించిన మంకాలమ్మ ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో రెడ్డి సంగం సభ్యులు పునర్నిర్మానం భావించి పున ప్రతిష్ట కార్యక్రమాన్ని గత సంవత్సరం వైభవంగా నిర్వహించారు. పునః ప్రతిష్ట మొదటి వార్షికోత్సవాన్ని ఆదివారము నాడు ఘనంగా నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి విద్యుత్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్

అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
విద్యుత్ వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ లబ్ధిదారుల ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు డివిజన్, సబ్ డివిజన్ సెక్షన్ ఆఫీసులలో ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యుత్ ప్రజావాణిని పటిష్ట పరచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి, వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలను తీసుకుంటామన్నారు. కావునా మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏఈ ప్రమోద్ విద్యుత్ వినియోగదారులకు సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సభ2004-2005,ఎస్ఎస్సి బ్యాచ్ రాచులూరు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్



అక్షర విజేత మహేశ్వరం

రాచులూరు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ 2004 –2005 సంవత్సరం %వాజ%,బ్యాచ్ ,పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన సభ కందుకూరు మండల కేంద్రంలోని సీతారామశాస్త్రి ఫంక్షన్ హాల్ లో ఈరోజు ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు అధ్యాపకులు మరియు ఉపాధ్యాయ బృందం,

పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ తమ అభిప్రాయాలను పంచుకొని అందరు కలిసి సంతోషంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు, అంజయ్య, కృష్ణ, నరసింహ, పాండురంగారెడ్డి, లక్ష్మీనారాయణ, లతా మంగేష్కర్, శ్రీదేవి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## నేర సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్



అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం లో కమిషనరేట్ పరిధిలోని డిప్యూటి పోలీస్ కమీషనర్లు, అన్ని డివిజన్ల అసిస్టెంట్ పోలీస్ కమీషనర్లు మరియు ఇనస్పెక్టర్లతో అదివారం పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు .దొంగతనం కేసులు, కోట్లట కేసులు, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాలపడే వారిపైన కఠిన చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి, మద్యం అక్రమ రవాణా అరికట్టడం, చేడు నడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, అలవాటు పడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ మొదలగు అంశాలపై కులకుషంగా చర్చించి అధికారులకు తగు సూచనలు మరియు సలహాలను అందించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్అధికారులతో మాట్లాడుతూ నగరంలో క్రమం తప్పకుండా ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్లలో ఫుట్ పెట్రోల్లింగ్ నిర్వహించి అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చెయ్యాలని, ముఖ్యంగా కొత్తపేట, అజిత్ సింగ్ నగర్, నున్న మరియు ఇతర ముఖ్య ప్రాంతాలలో ఏ.ఆర్ సిబ్బంది సహకారంతో పటిష్ట నిఘా ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో జరిగిన గొడవలను ఆసరాగా చేసుకుని మళ్ళీ గొడవలు పడే అవకాశాలు ఉన్న ప్రదేశాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గొడవలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, వాటిని కోర్ట్ నందు ఫైల్ చేసి, సి.సి.నెంబర్లు వచ్చేవిధంగా చూడాలి అని తెలి పారు.బ్లేడ్ బ్యాచ్, గంజాయిసేవించే మరియు అమ్మే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ముఖ్యమయిన ఫిర్యాదులు, విశేషాలు వంటి వాటిని పైఅధికారులు దృష్టి కి చేరే విదంగా చూడాలని అన్నారు. బ్లేడ్ బ్యాచ్, రౌడీ, కే.డి, సస్పెక్ట్, గంజాయి సేవించే వ్యక్తుల మధ్య గాని గ్రూప్ ల మధ్య గాని అంతర్గత విభేదాలు ఉన్నాయా అన్న విషయం గమనించి. వారికి కౌన్సిలింగ్ చెయ్యాలని అన్నారు.

మహిళా సంబంధిత కేసులలో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటు సారా తయారి, అక్రమ మద్యం, గంజాయి మొదలైన అక్రమ రవాణాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఎస్.ఈ.బి. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దిశా వాహనాల సిబ్బంది నిర్మానుష్య ప్రదేశాలలో గస్తి ఎక్కువగా తిరిగేవిధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ వాటి సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్న పిల్లలకు సంబందించి నమోదైన కసు ల్లో తప్పనిసరిగా నిందితులకు కఠిన శిక్షలు పడేలా కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం ద్వారా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో డి.సి.పి.లు కె.శ్రీనివాసరావు , ఉదయరాణి, చక్రవర్తి, అడిషినల్ డి.సి.పి.లు టి.కనకరాజు,కృష్ణమూర్తి నాయుడు గారు, డి.ప్రసాద రావు, శ్రీహరి, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు మరియు ఎస్.ఈ.బి. అధికారులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించాలి... -మరికల్ ఎస్సై కె.మురళి..





అక్షర విజేత: మరికల్ /ధన్వాడ: శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని మరికల్ ఎస్సై మురళి సూచించారు.ఈ నేపథ్యంలో ఆదివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో హిందూ, ముస్లిం సోదరులతో, పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగ రోజు గోవధ నిషేధించబడిందని, హైకోర్టు ఆదేశాలను తప్పక పాటించాలని సూచించారు. గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు చట్టాన్ని అతిక్రమించిన, అనుసరించకపోయినా వారిపై చట్టపరమైన చర్యలు విధిస్తామని ఎస్సై తెలిపారు. కనుక పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హిందూ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు..

## నారాయణపేట జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శిక్తా పట్నాయక్ ....





అక్షర విజేత :మరికల్/ధన్వాడ

మరికల్ :నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా సిక్తా పట్నాయక్ గారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సిక్తా పట్నాయక్ గారు నారాయణపేట జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్ కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా ఆమె బాధ్యతలు స్వీకరించారు.నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. నర్సింగరావు,డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు, సిబ్బంది,అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్లోని వివిధ విభాగాలను పరిశీలించారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన నిజాంసాగర్ ఎస్ఐ సుధాకర్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో/ నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నడిమి తండకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఆరు నెలల క్రితం పోగొట్టుకున్నరు సెల్ ఫోన్ దీంతో నిజాంసాగ ర్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు పోలీసులు క్లియర్ పోస్టల్ ద్వారా ఫోన్ గుర్తించడం జరిగింది ఆదివారం రోజున ఎస్ఐ సుధాకర్ సెల్ఫోన్ పోగొట్టుకున్న ఇద్దరు వ్యక్తులకు సెల్ ఫోన్ అప్పగించారు వ్యక్తి ఆరేడు గ్రామానికి చెందిన వ్యక్తి మరో వ్యక్తి నడిమి తండా ఇకనైనా ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే నిజాంసాగర్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వాలని ఎస్ఐ సుధాకర్ అన్నారు

## బస్సులో ఒరిజినల్ ఆర్ సి పోయినది



అక్షరవిజేత,చారకొండ:

చారకొండ మండల కేంద్రానికి చెందిన కొప్పు నరేష్ తండ్రి బాలయ్య కు గల సూపర్ క్యారియర్ నెంబర్ టీఎస్ 31 టి ఏ 52 10, వాహనం ఒరిజినల్ ఆర్ సి పోయినది.ఆదివారం రోజున చారకొండ నుండి కల్వకుర్తికి అవసరాల నిమిత్తం పొయి తిరిగి కల్వకుర్తి లో ఆర్టిసి బస్సు అందాద సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఎక్కి చారకొండ వెళ్లడానికి టికెట్ తీసుకుని చారకొండ బస్సు దిగి పర్సు చూసుకుంటే పరుసు పోయినది.పర్సులో సూపర్ క్యారియర్ ఒరిజినల్ ఆర్ సి,లైసెన్స్,ఆధార్ తో పాటు 2000 రూపాయల దాకా పర్సులో ఉన్నాయని,ఎవరికైనా దొరికినాగాని దొంగలించిన గాని విలువైన ఒరిజినల్ ఆర్ సి ఉంది కనుక దయచేసి ఈ క్రింది నెంబర్ కు9666863645 ఫోన్ చేసి సమాచారం అందించగలరని మనవి.

## దేవదాయశాఖ మంత్రిని కలిసిన ఈవో పెద్దిరాజు



అక్షరవిజేత, శ్రీశైలం :

శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు,రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి వారిని ఆదివారం నెల్లూరులోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు,మంత్రివర్యులకువేదాశీర్వచనంతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు, వేదపండితులు పాల్గొన్నారు.

## ఘనంగా గోకవరం టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ రాజు పుట్టినరోజు వేడుకలు

**ఆశీస్సులు అందజేసిన జ్యోతుల లక్ష్మి దేవి**

**శుభాకాంక్షలు తెలిపిన అనీష్ నెహ్రూ**



అక్షర విజేత ,గోకవరం.


టిడిపి యువ నాయకులు, గోకవరం మండల టిడిపి మీడియా కో–ఆర్డినేటర్, కృష్ణునిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షులు కొంగరపు రాజు పుట్టినరోజు వేడుకలు తిరుమలాయపాలెం లో ఘనంగా నిర్వహించారు. జ్యోతుల లక్ష్మీ దేవి, ఆమె తనయుడు అనీష్ నెహ్రూ సమక్షంలో కేకు ను కట్ చేసి రాజు పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా జరిపారు . ఈ సందర్భంగా రాజుకు జ్యోతుల లక్ష్మీదేవి ఆశీస్సులు అందించారు. అనీష్ నెహ్రూ,టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతుల లక్ష్మీదేవి మాట్లాడుతూ నెహ్రూ కుటుంబం చేపట్టినటువంటి ప్రతీ కార్యక్రమంలో రాజు పాల్గొని తన సేవలను నెహ్రూ కుటుంబానికి అందించారని ఆమె అన్నారు.కష్టపడిన ప్రతీ ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందనని,ఇదేవిధంగా భవిష్యత్తులో రాజుకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జ్యోతుల లక్ష్మి దేవి ఆమె తనయుడు అనీష్ నెహ్రూ సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురంశెట్టి శివాజీ, వల్లేపల్లి సత్యనారాయణ,ఉండమట్ల దొరబాబు,కోన శివ నాయుడు, పోలి సత్యనారాయణ,కోడూరి సత్యనారాయణ, పెరుమళ్ళ సూర్య ప్రకాష్ రావు,కాకర విష్ణు, గంగిరెడ్ల దైవ ప్రసాదు, వాకాడ బుజ్జి, వాకాడ ప్రసాదు,శెనంశెట్టి శ్రీను, గొల్లపల్లి మహేష్,మేడి రాజు, తలాటి శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బీసీ దంపతులను కలిసి అభినందనలు తెలిపిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



అక్షర విజేత బనగానపల్లె,

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డిలను ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్ ,డివిజన్ ఉపాధ్యక్షులు సూర్య నరసింహారెడ్డి, ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి ,టీవీ9 జవహార్, నియోజకవర్గ కార్యదర్శి స్వతంత్ర టీవీ షాషావలి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ,మండల ఉపాధ్యక్షులు నేను సైతం మధు, కార్యదర్శి సూర్య రాజేష్ సీనియర్ విలేకరులు ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లు విష్ణువర్ధన్ రెడ్డి ఈనాడు వెంకట రాముడు, నగేష్ టీవీ 5 సుబ్బయ్య ,ఏబీఎన్ రమణ, మనోహర్ ,దిశ న్యూస్ కుమారస్వామి, జనం దస్తగిరి, అక్షర విజేత న్యూస్ వెంకటరాముడు తదితరులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డిలను కలిసి అభినందనలు తెలిపారు..



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూన్ 17,2024
హైదరాబాద్

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు.! జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.
శివంపేట్ మండలంలోని వెంకయతాండ లోని బాణావత్ నర్సింగ్ వాళ్ళ భార్య అనారోగ్యం బాగాలేక మృతి చెందడం జరిగింది . ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రంగీలా అంజనేయులు , తాజా మాజీ వార్డు సభ్యుడు శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు హనుమంతు, బాలు, బాల్ సింగ్, ఫుల్ సింగ్ తాండవాసులు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసంఆర్థిక సహాయం అంద చేసిన సంఘ సేవకులు!! జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట్ మండల కేంద్రంలోని కుంట మహేష్ కు కాలు ఫ్యాక్చర్ కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు ,శివంపేట్ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, అలాగే వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ వారి కుటుంబాన్ని ఎల్లవేళలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, బసంపల్లి పోచ గౌడ్ ,కుంట రాజు ,మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాసంపల్లి రామా గౌడ్, కుంట లింగం, కర్రె రాజు,చింతకింది పోచయ్య, పెద్ద కోల ప్రవీణ్, పెద్ద కోళ్ల జగదీష్, కర్రె కృష్ణ ,కుంట నవీన్ సిహెచభాను , కె,వంశి, మరియు పబ్బ మహేష్ గుప్తాయువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బీసీ దంపతులను కలిసి అభినందనలు తెలిపిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



అక్షర విజేత బనగానపల్లె,
రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డిలను ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్ ,డివిజన్ ఉపాధ్యక్షులు సూర్య నరసింహారెడ్డి, ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి ,టీవీ9 జవహార్, నియోజకవర్గ కార్యదర్శి స్వతంత్ర టీవీ షాషావలి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ,మండల ఉపాధ్యక్షులు నేను సైతం మధు, కార్యదర్శి సూర్య రాజేష్ సీనియర్ విలేకరులు ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లు విష్ణువర్ధన్ రెడ్డి ఈనాడు వెంకట రాముడు, నగేష్ టీవీ 5 సుబ్బయ్య ,ఏబీఎన్ రమణ, మనోహర్ ,దిశ న్యూస్ కుమారస్వామి, జనం దస్తగిరి, అక్షర విజేత న్యూస్ వెంకటరాముడు తదితరులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డిలను కలిసి అభినందనలు తెలిపారు..

## పలు సమస్యలపై డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందించిన గ్రామీణ వైద్యులు

### గ్రామీణ వైద్యులపై దాదులను నిలిపివేయాలని వినతి.



బోనకల్ జూన్. 16, అక్షర విజేత : గత కొన్ని రోజులుగా జిల్లాలో గ్రామీణవైద్యులపై టిఎస్ఎంసి చేస్తున్న దాడులను నిలిపివేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క ను తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం నాయకులు కోరారు, మండలంలోని తూటికుంట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావు. లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో, తండాలల్లో అత్యవసర సమయాల్లో గ్రామీణ వైద్యులుగా ప్రథమ చికిత్స. అందిస్తున్నామన్నారు. ఎన్నో యేండ్లుగా గ్రామీణ వైద్యులుగా పనిచేస్తు నేడు ఒక్కసారిగా వైద్యసేవలు నిలిపివేయాలని టిఎస్ఎంసీ. హెచ్చరిస్తుండడం బాధకరమన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటులో ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ ఇచ్చి, గుర్తింపు ఇస్తామని మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రభుత్వం రక్షణ కల్పించి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని, జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని వేడుకున్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్యకు అందజేసిన వారిలో బోనకల్ మండల అధ్యక్షులు యంగల గౌతమ్, కార్యదర్శుల, బాలస్వామి ( బాలు), జిల్లా నాయకులు జెడిమూర్తి, గోపి, శ్రీనివాసరావు, హుసేన్, మరీదు కిషోర్, నాగేశ్వరరావు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్



అక్షర విజేత:చిగురుమామిడి:
హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి, నా నాయకత్వాన్ని బలపరిచిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇచ్చిన మద్దతుతో రెట్టించిన ఉత్సాహంతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

చిగురుమామిడి మండల కేంద్రములో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలములోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజల యొక్క సమస్యలను సావధానంగా విని సంబంధిత శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిస్కారం చేశారు. ప్రజలతో సాదా సీదాగా పలు అంశాలపై ఇస్తాగోష్టిగా మాట్లాడారు. ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి నా ప్రప్రధమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమములో జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారులు జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఐరేని సత్యనారాయణరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు ఓరుగంటి భారతీదేవి, మహిళా మండల అధ్యక్షురాలు పోలు స్వప్న, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, ఎనగందుల లక్ష్మణ్, కానవేణి శివకుమార్, కూన మహేందర్, పూదరి వేణు అందే సురేష్ పచ్చిమట్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని అభినందించిన మంత్రి పొన్నం



అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నుండి పదోతరగతిలో మండల వ్యాప్తంగా 10జీపిఏ సాధించిన విద్యార్థిని దాసరి సిరివైష్ణవ్య రవాణా, బిసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. మంత్రితో పాటు కరీంనగర్ రూరల్ ఏసీపి వెంకటరమణ, తిమ్మాపూర్ సి.ఐ స్వామి, చిగురుమామిడి ఎస్.ఐ రాజేష్, జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి దాసరి ప్రవీణ్, పూదరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ....

### పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి..



అక్షర విజేత: మరికల్/ ధన్వాడ
ఈద్- అల్- అదా (బక్రీద్) పండుగ పురస్కరించుకుని పేట జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దానధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. త్యాగం, సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుందని అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం అలైహి వసల్లం గారి మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారు. ఇంతటి గొప్ప పండుగను సుఖ సంతోషాలతో సంతోషంగా జరుపుకోవాలని ఆమె ప్రజలను కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ కార్మికుల సమస్యలపై

### తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మరియు ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క వినతి పత్రం



అక్షరవిజేత,బోనకల్
మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలోని ఉప ముఖ్యమంత్రివర్యులు పర్యటనలో భాగంగా విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అన్ మ్యాండ్ కార్మికులు వారు వివరించారు ఎన్పీడీసీఎల్ కంపెనీలో 2013 అనగా 10 సంవత్సరాలుగా 1600 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు పనిచేయుచున్నారు ఇందులో విద్యుత్ ప్రమాదంలో 60 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు చనిపోవడం జరిగింది మాకు ఎటువంటి న్యాయం జరగలేదు మేము విద్యుత్ శాఖలో అతి తక్కువ వేతనంతో నిత్యం అనునిత్యం ప్రమాదపు అంచుల్లో పనిచేయుచున్నాము మాలో ఎంతోమంది విద్యుత్ సంస్థ విధులు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు కొందరైతే అంగవైకల్యం చెంది దిక్కులేని దీన పరిస్థితిలో ఉన్నారు చాలీచాలని వేతనాలతో మా కుటుంబాన్ని పోషించుకుంటూ డిపార్ట్మెంట్ ఇచ్చే 13,734 రూపాయలల్లో కాంట్రాక్ట్ కమిషన్ ఈపీఎఫ్ ఈఎస్ఐ కటింగ్లు పోగా మిగిలిన వేతనంతో ఒక పూట తిని మరొక పూట పస్తులు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాము మమ్మల్ని విద్యుత్ సంస్థ పర్మినెంట్ ఉద్యోగులకు గుర్తిస్తారు అనే చిన్న ఆశతో విరామం లేకుండా పనిచేస్తున్నాము గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎస్పీడీసీఎల్ కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేశారు వారితోపాటు మాలాగే కరెంట్ పోల్ ఎక్కి పనిచేసే కటర్లు కూడా ఆర్టిజన్లలో గుర్తించారు మరియు ఇదే రాష్ట్రంలో ఉన్న మరొక కంపెనీ ఎన్పీడీసీఎల్ లో కరెంట్ పోల్ ఎక్కి పనిచేస్తున్న మమ్మల్ని మాత్రం ఆర్టిజన్గా గుర్తించలేదు ఇది న్యాయమేనా ఒక రాష్ట్రంలో పనిచేస్తూ ఒకే పని చేస్తున్న ఒకే కంపెనీలో ఒకలాగా మరో కంపెనీలో మరోక లాగా ఎంతవరకు సమాజసం కార్మికులుగా పనిచేస్తున్న మహా పరిస్థితి గ్రహించి మమ్మల్ని కూడా ఆర్టిజన్ గుర్తించాలని కోరారు. ఈ సమస్యపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మీ సమస్యను సాధ్యమైన త్వరలోనే పరిష్కరిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ప్రెసిడెంట్ తగరం రమేష్ వైస్ ప్రెసిడెంట్ నవీన్,తిరుపతిరావు, సురేష్, జ్వాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు ముదిరాజ్ ను కలిసిన జగదెవపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు



అక్షర విజేత గజ్వేల్ :- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను ఆదివారం జగదెవపూర్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు మండల యువజన సంఘం అధ్యక్షులు హెమ సురేష్,వట్టిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల బాలరాజ్.చాట్లాపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింలు.జంగంరెడ్డి పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కోండయ్య.మాందాపూర్ గ్రామ శాఖ యువజన సంఘం అధ్యక్షుడు నర్ర అనిల్. లు మర్యాదపూర్వకంగా కలిశారు.అనతంరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ ప్రతిష్ట కోసం పని చెసిన మి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విజేత

సోమవారం జూన్ 17,2024

హైదరాబాద్

అక్షర విజేత NEWS



## డోలాహారణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...

అక్షర విజేత :మరికల్/ధన్వాడబీ

పేట జిల్లా మరికల్ పట్టణ మూడవ ఎంపీటీసీ సీమ గోపాల్ ద్వితీయ పుత్రుని డోలరహణ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు, పాల్గొని ఆ బాబు ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి , మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్, చెన్నయ్య, కంచరి హరీష్, గొల్ల రాజు , పి రామకృష్ణ, పి .రాఘవేందర్, టైసన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బక్రీద్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపినజహీరాబాద్ పార్లమెంట్సభ్యులు ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్



అక్షర విజేత

ముస్లింల పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ గారితో కలిసి మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ గారు పట్టణంలోని ఈద్గాకు విచ్చేసి ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపనున్నారు. కావున ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,యుత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐనాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గోవాల్సిందిగా కోరుచున్నాం. మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారి కార్యాలయం

## నూతన కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరణ



అక్షర విజేత మహబూబ్ నగర్ బ్యూరో

సాధారణ బదిలీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 20 మంది కలెక్టర్లను బదిలీలు చేశారు. దానిలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా బి.విజయేంద్ర, నారాయణపేట నూతన కలెక్టర్ గా సిక్తా పట్నాయక్, వనపర్తి జిల్లా కలెక్టర్ గా ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ కలెక్టర్ గా పదావత్ సంతోష్ ఆదివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు.గతంలో మహబూబ్ నగర్ లో పనిచేసిన రవినాయక్ బదిలీ పై వెళ్ళారు.కాగా ఆయన స్థానంలో బి.విజయేంద్ర బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ గా పని చేసిన కోయ శ్రీ హర్ష బదిలీపై పెద్దపల్లి కి వెళ్లారు. ఆయన స్థానంలో సిక్తా పట్నాయక్ బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ గా పని చేసిన తేజస్ నందు లాల్ పవార్ సూర్యాపేటకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఆదర్శ్ సురభి బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ లో పనిచేసిన ఉదయ్ కుమార్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బాదావత్ సంతోష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు, ప్రముఖులు కలెక్టర్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వనదుర్గకు జనహారతి

### ఏడుపాయల్లో పోటెత్తిన భక్తజనం

### వనదుర్గాదేవి కి ఘనంగా బోనాలు

### అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు





అక్షరవిజేత,పాపన్నపేట

తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి క్షేత్రంలో ఆదివారం భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. భక్తులు దుర్గాదేవి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ గర్భాలయంలో ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్,రాముశర్మ,పవన్ శర్మ తదితర అర్చకులు పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వర్ణంలో దుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. అమ్మవారిని ఆలయ చైర్మన్ సాతేల్లి బాలాగౌడ్, ఆలయ ధర్మకర్తలు దర్శించుకొని పూజలు నిర్వహించారు. డప్పుచప్పులు...బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు, నిమ్మకాయలు,స్వీట్లు, పండ్లు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్,ధర్మకర్తలు,ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

## గజ్వేల్ ప్రజలకు అందుబాటులో మల్టీస్పెషల్టి హాస్పిటల్

## మల్టీస్పెషల్టి హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి




అక్షర విజేత గజ్వేల్ :-

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆదివారం సంగాపూర్ రోడ్ లో పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను పల్స్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి హాస్పిటల్ యాజమాన్యం పూల బొకేలతో, శాలువతో సన్మానించారు, అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలు ఇలా అన్ని సౌకర్యాలు ఉండే మంచి వైద్య నిపుణులు కలిగిన హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు, ప్రజలకు మంచి వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు, ప్రజలకు సేవ చేయడంలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండి పేద ప్రజలకు సేవలు అందించాలిఅని అన్నారు, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గజ్వేల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పెట్టడం హర్షించదగ్గ విషయమని వారన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జడ్పీటీసీ పంగ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, స్థానిక కౌన్సిలర్ గుంటుకు రాజు, స్థానిక డాక్టర్లు డా, ఎలిశాల లింగం, డా, కొలిచెలిమి మహిపాల్, డా, మల్లయ్య, హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ తుషార్, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీనాథ్ ,డాక్టర్ నవీన్ రావు ,డాక్టర్ అలీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మోహన్ బాబు, శ్రావణ్ ,వెంకట్ గౌడ్ హాస్పిటల్ స్టాఫ్ తదితర సిబ్బంది, లోకల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరణ



అక్షర విజేత మహబూబ్ నగర్ బ్యూరో

సాధారణ బదిలీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 20 మంది కలెక్టర్లను బదిలీలు చేశారు. దానిలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా బి.విజయేంద్ర, నారాయణపేట నూతన కలెక్టర్ గా సిక్తా పట్నాయక్, వనపర్తి జిల్లా కలెక్టర్ గా ఆదర్శ్ సురభి ఆదివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు.గతంలో మహబూబ్ నగర్ లో పనిచేసిన రవినాయక్ బదిలీ పై వెళ్ళారు.కాగా ఆయన స్థానంలో బి.విజయేంద్ర బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ గా పని చేసిన కోయ శ్రీ హర్ష బదిలీపై పెద్దపల్లి కి వెళ్లారు. ఆయన స్థానంలో సిక్తా పట్నాయక్ బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ గా పని చేసిన తేజస్ నందు లాల్ పవార్ సూర్యాపేటకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఆదర్శ్ సురభి బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు, ప్రముఖులు కలెక్టర్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్య వైద్యం ప్రజా సమస్యలే మొదటి ప్రాధాన్యత వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభి.



వనపర్తి జిల్లా విద్య వైద్య. ప్రజా సమస్యల పై మొదటి ప్రాధాన్యత ఉంటుంది వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభి.
వనపర్తి జిల్లా కలెక్టర్ గా ఆదివారం వీధుల్లో నియమితులైన ఆదర్శ్ సురభి ను పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి... జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు విద్యా వైద్య పై ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు 2018 బ్యాచ్ ఐఏఎస్ ఆయన ఆదర్శ్ సురభి. ఆయనకు వనపర్తి జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో అదనపు (రెవిన్యూ) కలెక్టర్ ఎం నాగేష్ పూల మొక్కతో సాదర ఆహ్వానం పలికారు. వనపర్తి జిల్లా కలెక్టర్ గా సి టి సి పై సంతకాలు చేసి బాధ్యతను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం తో పాటు విద్యాపరంగా అభివృద్ధి చేసేందుకు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ ఆదర్శ్ సురభి కు మొక్కలు ఇచ్చు స్వాగతం పలికారు చిత్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి. వనపర్తి అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నాగేష్. జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికా సీతారాం నాయక్. వనపర్తి కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి. వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు. ఎలక్షన్ సి సెక్షన్ అధికారి రమేష్ రెడ్డి. తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ఎస్సై లావణ్య.



అక్షర విజేత నసర్లాబాద్ ప్రతినిధి

నసురుల్లాబాద్ మండల పరిధిలో అన్ని గ్రామాల ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ప్రశాంతంగా వాతావరణం కుటుంబ సభ్యులతో..సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ ప్రకటన జారీ చేశారు.ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను విధంగా పోలీసులు కట్టదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉన్న ప్రధాన మసీదులు, ఈద్గాల వద్ద కట్టదిట్టమైనబందోబస్తు ఏర్పాటు చేశారు. గోవులను ఒకచోటి నుండి మరొక చోటుకు తరలించే క్రమంలో తగిన ధ్రువకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఆమె చట్టాన్ని ఎవరైనా అధికమిస్తే అట్టి వారిపై కఠిన శిక్ష పడేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . మత సమరస్యానికి భంగం కలిగించే . విధంగా ఎవరైనా రెచ్చగొట్టి ప్రసంగాలు చేసిన సోషల్ మీడియంలో అసభ్య పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు . బక్రీద్ పండగ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## శివంపేట మండల ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు !! జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.
శివంపేట మండల ముస్లిం సోదరి సోదర మణులకు ఈద్-ఆల్-ఆదా (బక్రీద్) పండుగ శుభాకాంక్షలు జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తెలిపారు. అనంతరం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ త్యాగం, సహనం, ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దానధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తాగుర్తు చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్.



అక్షర విజేత నర్సలాబాద్
నస్రుల్లాబాద్ మండల పరిధిలో మిర్జాపూర్ గ్రామస్తులు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కామారెడ్డి జిల్లా మిర్జాపూర్ గంగపుత్ర సంఘం నాయకులు గంగపుత్రుల సమస్యలను ఆయనకు తెలియజేశారు. గంగపుత్రులకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ చైర్మన్ గ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మత్స్య శాఖ మాజీ అధ్యక్షులు దొబ్బల గంగాధర్, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ ఎర్ర సాయిలు, నర్ర సాయిలు, పోలీస్ సాయిలు గుల పోషెట్టి పాల్గొన్నార.

## మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు గైని బాలరాజ్ జిబిఆర్ న్యూస్ ఛానల్ సీ ఈ ఓ

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
చారకొండ మండల ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు,మత పెద్దలు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని జిబిఆర్ న్యూస్ ఛానల్ సీఈవో గైని బాల్రాజ్ శుభాకాంక్షలు



## అక్రమ కట్టడాల కూల్చివేత



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీం జిల్లా తిర్యాని మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల్లో రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు వెలిశాయి. ఆదివారం పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. కట్టడాలను నిర్మిస్తున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించలేదని, ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## బక్రీద్ పండుగకు భారీ బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపిఎస్.

**జిల్లా వ్యాప్తంగా 6 చెక్పోస్టులతో ముమ్మర తనిఖీలు**

**మతసామరస్యాన్ని కాపాడుతూ పండుగలను నిర్వహించుకోవాలి**

**జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.**

**సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదు**

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ సోదర భావంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రేపటి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన బందోబస్తు నిర్వహించబోయే అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వార దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా ఆరు చెక్పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు అసిఫాబాద్ కాగజ్ నగర్ రెబ్బెన జైనూరు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా కాపాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తుల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ప్రజలు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదని తెలియజేశారు, సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు ఇతరుల మనోభావాలు దెబ్బ తినే విధంగా అసభ్యకరమైన పోస్టు వచ్చిన, ప్రజలు పట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా సమన్వయం పాటిస్తూ అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మరాదని వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఎటువంటి సమాచారం అందజేయాలన్న డైల్ - 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సంప్రదించాలని తెలియజేశారు ఎవరైనా వ్యక్తులు కావాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన లేదా ఏవైనా అవాంఛనీయ చర్యలకు పాల్పడిన వారి పైన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు



## అల్లుడిని హత్య చేసిన మామ

అక్షర విజేత అలంపూర్
నిద్రిస్తున్న అల్లుడుపై అర్ధరాత్రి మామ రాళ్లతో కొట్టి హత్య చేసిన సంఘటన ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన చాకలి మద్దిలేటికి ఇద్దరు కుమార్తెలు చిన్న కూతురు మహేశ్వరిని ఆరు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలుకు చెందిన దేవేందర్(36) కు ఇచ్చి వివాహం చేశారు. మద్యానికి బానిసైన దేవేందర్ వివాహమైన రెండు నెలల నుంచి మహేశ్వరుని వేధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భర్త వేధింపులు తాలలేక మహేశ్వరి గత కొన్ని రోజులుగా పుట్టింట్లోనే ఉంటుంది. ఈ క్రమంలో శనివారం రాత్రి దేవేందర్ ఉండవల్లికి వచ్చి మరొకసారి భార్యతో గొడవపడ్డాడు. ఇంట్లో నిద్రిస్తున్న అల్లుడు పై అర్ధరాత్రి మామ చాకలి మద్దిలేటి రాళ్లతో మోదీ హత్య చేసినట్లు సిఐ రవిబాబు తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుడి తల్లి జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అలంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని గద్వాల్ డిఎస్పి సత్యనారాయణ సిఐ రవి బాబు,ఎస్ఐ శ్రీనివాసులతో కలిసి పరిశీలించి వివరాలు వెల్లడించారు.





## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండలం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పెబ్బేటి తేజారెడ్డి కుమారుడు ఆర్యన్ మ్యాన్ పుట్టినరోజు వేడుకల మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రివర్యులు జూపల్లి అనుచరులు చిన్నంబావి మండల పరిధిలోని కాలూరు గ్రామానికి చెందిన కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో లక్ష్మి కృష్ణ గార్డెన్ లో జరిగిన పెబ్బేటి తేజారెడ్డి కుమారుడు ఆర్యన్ మ్యాన్ మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని అక్షింతలు వేసి నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణప్రసాద్ యాదవ్,జంగ బిచపల్లి యాదవ్,పసుపుల రంజిత్ కుమార్,బడికెల బాలు యాదవ్,సురేందర్ సింగ్,వడ్డెమాన్ బిచ్చన్న,ప్రభు గౌడ్,మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,మహేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు జూపల్లి వెంకటయ్య యాదవ్,ముజ్జి బాయ్

అక్షర విజేత,చారకొండ:
చారకొండ మండల ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు,మత పెద్దలు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ముజ్జిభాయ్ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జూపల్లి గ్రామంలో కోట మైసమ్మ పండుగ గ్రామ ప్రజలు అమ్మవారికి ధూప నైవిద్యాలు సమర్పించి ఘనంగా జరుపుకోవాలని వారు గ్రామ ప్రజలను కోరారు.



## అక్రమంగా తరలిస్తున్న పశువుల లారిని పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
అక్రమంగా తరలిస్తున్న పశువులను బెజ్జుర్ పోలీసులు ఆదివారం తెల్లవారుజామునపట్టుకున్నారు. బెజ్జూర్ ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం. తమకు అందిన పక్కసమాచారం మేరకు బెజ్జూర్ మండలం కుంటల మానేపేల్లిలో అక్రమంగా లారీలో తరలిస్తున్న 36 పశువులను ఎస్ఐ పట్టుకున్నారు. పశువుల సంబంధించి వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో లారేని, పశువులను పోలీస్ స్టేషన్ కు తరలించి ఒకరి పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

## మాజీ సర్పంచిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత అదిలాబాద్ప్రతినిధి:-
కెరమెరి మండలంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గోలేటి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి సొల్లు లక్ష్మీని గోలేటి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ రావు, పల్లాస్, సాంబ గౌడ్, రవీందర్, సాయి, రవికుమార్, వామన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నంబాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2008 - 09 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు నంబాల మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్, పాల్గొన్న ఉపాధ్యాయులు సోమశేఖర్ రాజశేఖర్, రమణ, రాజన్న, రాజేష్, రజిత, రాజేశ్వరి వెంకట్ తో పాటు తదితరులు పాల్గొన్నారు




## విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం

### లి ఏ డి ఈ లోక్ నాధ్ రెడ్డి

అక్షర విజేత మరిపెడ:-
టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు,తొర్రుర్ డి ఈ పర్వేక్షణలో నేటి నుంచి ప్రతి సోమవారం విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ లోక్ నాద్ రెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మరిపెడ సబ్ డివిజన్ కార్యాలయం తో పాటు, ఎల్లంపేట,చిన్నగూడూరు ,నర్సింహుల పేట విద్యుత్ సెక్షన్ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరిస్తారని కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ముదిమాణిక్యం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




అక్షర విజేత: చిగురుమామిడి
చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో 2012 -13 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు స్థానిక స్కూల్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.ఈ ఈ సందర్భంగా వారికి విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ జీవితం లో కష్టపడి ఇంక ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులంతా ఇదేవిధంగా కలసి మెలసి ఉంటూ కష్ట సుఖాల్లో ఒకరికి ఒకరు తోడుగా ఉండాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు వారి చిన్న నాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకొని సరదాగ రోజంతా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్.యం విజయలక్ష్మి, శరత్ బాబు, సమ్మిరెడ్డి, మొహిన్ అహ్మద్ , అన్నపూర్ణ, హరిత నిర్మల,విద్యార్థులు రాజశేఖర్, శ్యాంసుందర్, అజయ్ ,శ్రీకాంత్,మణికంఠ రెడ్డి, భరత్ రెడ్డి,మహేందర్ రెడ్డి, రాజు,కిషన్, అర్జున్ తరుణ్, అనిల్,స్వప్న,తేజస్విని, జ్యోతి,తో పాటు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు

## నియోజకవర్గం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



అక్షర విజేత,తాండూరు
ఈద్ - ఆల్ - ఆదా (బక్రీద్ ) పండగ పురస్కరించుకొని తాండూరు నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.
భక్తి,త్యాగం, కరుణ, సహనం,విశ్వాసం, ఈ పండగ ఇచ్చే మంచి సందేశాలు
దానధర్మాల కు ప్రతీక బక్రీద్ పండుగ ప్రజల్లో పెంపొందిస్తున్నదన్నారు.. సకల మత విశ్వాసాలను, సేవకు స్నేహం చిన్నంగా బక్రీద్ పండగ నిలుస్తుంది అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం అలైహి వసల్లం మహోన్నత త్యాగాన్నిత్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండగ జరుపుకుంటారు.
.అల్లా దయ ప్రజలందరి పై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



అక్షర విజేత,చొప్పదండి:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారానికి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ప్రజా సమస్యలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనేక హామీలతో అధికారానికి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క సమస్యను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించకుండా మాయ మాటలతో కాలం గడుపుతున్న ప్రభుత్వం ముఖ్యంగా రైతుల ధరణి సమస్యతో చాలామంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాక ఆందోళన పడుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాటలే తప్ప ఆచరణలు అమలు కనబడుటలేదు ఆరు గ్యారంటీలో ఒకటైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తాం అని చెప్పినటువంటి ప్రభుత్వం అనేక ప్రభుత్వ పాఠశాలల గదులను పరిశుభ్రపరిచే స్వీపర్లు లేక అటెండర్లు లేక అనేక పాఠశాలలు ఉన్నాయి అసలు అటెండర్లు ఉన్నారా లేరా విషయాన్ని ఉన్నత అధికారులతో సమీక్ష జరపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది తక్షణమే అటెండర్లు లేనటువంటి పాఠశాలలో అటెండర్లను భర్తీ చేయాలి పాఠ్యపుస్తకాలు పంపిణీలో మాజీ ముఖ్యమంత్రి మాజీ విద్యా శాఖ మంత్రి ఫోటోలు ఉన్నటువంటి పుస్తకాలను తనిఖీ చేయకుండా పంపిణీ చేయడంలో విద్యార్థులపై ఎంత ప్రేమ ఉందో రాష్ట్ర ప్రజలకు కనబడుతుంది గత ప్రభుత్వం పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసిన వాటిని ఆలస్యం చేయకుండా తక్షణమే పంపిణీ పంపిణీ చేయాలి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలోనెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు

## మెదక్ పట్టణంలో కొందరు కావాలని మతసిచ్చులు పెడుతున్నారు.

### ఎంతటి వారినైనా ఇలా చేస్తే వదిలిపెట్టం.

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హెచ్చరిక.



అక్షర విజేత.రామయంపేట.
మెదక్ జిల్లా కేంద్రంలో శాంతియుతంగా, సంతోషంగా ఉన్న కుల, మతాల పేరుతో లేనిపోని నిందలు మోపుతూ కావాలని తమపై లేనిపోనిందలు చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని సుందరవందరంగా తీర్చిదిద్దడంతోపాటు శాంతి భద్రతలో ఎంతో మంచిగా ఉన్నామని కొందరు రాజకీయ నాయకులు కావాలని రెచ్చగొట్టి గొడవలు కావాలని చేస్తున్నారు. ఇలాంటివారిని ఎంతటి వారినైనా వదిలే పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు.
ప్రశాంతమైన మెదక్ పట్టణాన్ని ప్రజలను రెచ్చగొట్టి గొడవలు పెడితే బిడ్డ ఎవరిని కూడా వదిలిపెట్టం జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే పోలీస్ శాఖకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని దోషులు ఎవరైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేయడం జరిగిందన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన తాజా మాజీ సర్పంచ్ అశోక్



అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్ ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగిందని, అశోక్ బాగున్నావా అని పేరు పెట్టి పిలవడం జరిగిందని ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలా అయితే ఉన్నారో ఇప్పుడు కూడా అదే ప్రేమ అభిమానం ఉన్న తెలంగాణ అధినేత కేసిఆర్ కు రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి, సన్మార్గమే దైవ మార్గం వింజమూరు చంద్రమౌళి.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని గాయత్రీ పరివార్ నిర్వాహకులు చంద్రమౌళి అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఎస్వీ కాంప్లెక్స్ లో ఐదు కుండ లీల గాయత్రి మహాయజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న మంచినే చూస్తూ సన్మార్గంలో నడవాలని న్నారు. తమ పిల్లలకు చిన్న వయసు నుండే తల్లిదండ్రుల పట్ల గౌరవం సమాజం పట్ల గౌరవం ఉండేలా పెంచాలన్నారు ప్రతిరోజు గుడికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులు గురువుల పాదాలకు నమస్కారం చేయించాలని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి ,వింజమూరు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఏరుకొండ రాము ,తోటపల్లి శ్రీనివాస్, నేలటి వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్న కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి.



అక్షర విజేత,కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి మండలంలో ఒక బొలెరో ట్రాలీ వాహనంలో అక్రమంగా 50 బస్తాలు సుమారు 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం రవాణా చేయుచుండగా నేనావత్ చిరంజీవి తండ్రి జహీల గ్రామం బద్య నాయక్ తండ వ్యక్తిని బియ్యం తో సహా కొండమల్లేపల్లి సెంటర్లో పట్టుకొని కేసు నమోదు చేసి బియ్యాన్ని సీజ్ చేసి తదుపరి విచారణ చేస్తున్నట్లు కొండమల్లిపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు .

## నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా స్థాయి ఎన్నికలు



అక్షర విజేత సిద్దిపేట
ఈనెల 18న సిద్దిపేట జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఎ న్నికలు నిర్వహిస్తున్నట్లు నిర్మాణ కమిటీ యులు సింగరాల కనకయ్య, జాలిగామా విద్యాకర్, రి సతీష్, సింగిరాల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ.. నా యి బ్రాహ్మణ సేవా సంఘం పునర్నిర్మాణం కోసం షన్లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని 25 మండలాలతో బ్రాహ్మ ణ సంఘాల నాయకులు రావాలని కోరారు.



## మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు సయ్యద్, అక్షర విజేత, రిపోర్టర్,....



అక్షర విజేత,బీమరికల్/ధన్వాడ
మరికల్ మండల ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు,మత పెద్దలకు మరియు మరికల్ మండలం ప్రజలకు శుభాకాంక్షలు, ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మరికల్ ,ధన్వాడ మండల, అక్షర విజేత రిపోర్టర్ సయ్యద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**అక్రమ అవినీతి అరాచకాలు లేని పాలనను అందించడమే నా లక్ష్యం అంటున్న బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డి**





అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
గత ఐదేళ్ల అరాచక పాలనలో శ్రీకాళహస్తి లోని రాజీవ్ నగర్ కాలనీ నుంచి బంధించబడ్డ రహదారి మరియు కాలువ భూములకు నేడు విముక్తి కల్పించిన సుధీర్ రెడ్డిఎన్నికల ప్రచారంలో అవినీతి అక్రమాలను అరికడతాం దోపిడీదారుల నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గన్ని కాపాడుతాం అని ఇచ్చిన హామీ మేరకు అవినీతిపై కోరడాలు జులుపించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగానే శ్రీకాళహస్తి టు పిచ్చాటూరు మెయిన్ రోడ్డు మార్గం నందుగల రాజీవ్ నగర్ కాలనీ నుంచి శివనాధ పురం వరకు ఉన్నటువంటి రోడ్డు మరియు కాలువ పరంబోకు భూములను ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తన అనుచరులు మరియు వైసీపీ కార్యకర్తలు కలిసి కాజేయడమే కాకుండా ఆ భూములకు నకిలీ పత్రాలను సృష్టించి కరెంటు మీటర్లు కూడా పుట్టించారు కొంతమేర భూమిని కొన్ని వందల కోట్లకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు అంతటితో ఆగక నిరుపేదలైనటువంటి వారి పట్టా భూములను సైతం వారిపై దౌర్జన్యం చేసి లాక్కొని వేల కోట్లు సొమ్ము చేసుకున్నారు ఏ అధికారికి ఫిర్యాదు చేసిన 24 గంటల్లో ఫిర్యాదు చేసిన వ్యక్తిపై దాడులు కేసులు ఇదంతా కూడా జగమెరిగిన సత్యం అయినప్పటికీ అధికారులందరినీ తమ చెప్పు చేతుల్లో పెట్టుకున్నా ఆ ఎమ్మెల్యే గత 5 ఏళ్లలో ఆడింది ఆట పాడింది పాటగా సాగింది అలాంటి అక్రమ సామ్రాజ్యాన్ని నేడు కుంకటి వేళ్ళతో సహా పెక్కలించి వేయడానికి మొదటి అడుగు వేశారు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డి అక్రమ కట్టడాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు అధికారులు మూడు భవనాలను తొలగించిందే తడువుగా కబ్జాదారులందరూ అధికారులను అడ్డుకుని అధికారులు ఈ ల్యాండ్ మాఫియా కు ఏ డిపార్ట్మెంట్ ఏ విధంగా సహకరించారో బట్టబయలు చేశారు చేసిందంతా అధికారులు చేసి ప్రభుత్వం మారేసరికి పతీతలుగా మాట్లాడడం విడ్డూరం అన్నారు

## బక్రీద్ పండగ శాంతియుతంగా నిర్వహించాలి తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఈద్గా మైదానం పరిశీలన





అక్షరవిజేత,తాండూరు
శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలిముస్లిం సోదరుల పవిత్ర పండగ బక్రీద్‌కు భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు.
ఆదివారం తాండూరు పట్టణ శివారు చెన్‌గెష్‌పూర్ రోడ్డు మార్గంలో ఉన్న ఈద్గా మైదానాన్ని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి రూరల్ సీఐ అశోక్ కుమార్, కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈద్గా కమిటి చైర్మన్ యూసుఫ్ ఖాన్‌తో కలిసి బక్రీద్ పండగ ఏర్పాట్లను సమీక్షించారు. మైదానానికి ప్రార్థనల కోసం వచ్చే వారికి చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ పండగ రోజు పండగ రోజు గోవధ నిషేధించబడిందని, హైకోర్టు ఆదేశాలను తప్పక పాటించాలని సూచించారు గోవులను ఆక్రమంగా తరలిస్తున్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎవరు చట్టాన్ని అధికమించిన అనుసరించక పోయినా వారిపై చట్టపరేమన చర్యలు విధిస్తామని తెలిపారు. కనుక పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని బక్రీద్ పండగకు భద్రత ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఈద్గా, మసీదుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద సంఖ్యలో హాజరయ్యే ఈద్గా మైదానం వద్ద నిఘా, భద్రత చర్యలు చేపడుతున్నామన్నారు. పండగ ప్రశాంతంగా జరిగేలా దృష్టిసారిస్తున్నామన్నారు. పండగను అందరు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటి సభ్యులు, మైనార్టీ పెద్దలు ఉన్నారు.

## కష్టం ఎక్కడో మేము అక్కడ.

**ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ**
**వ్యవస్థాపఅధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ**
**అవనగంటే రాధ కృష్ణ.**



అక్షర విజేత మందమర్రి
జెఎయం .ట్రైనింగ్ చేసే సమయంలో జారిపడి ఎముకలు విరగడం వలన అతనికి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడంతో అతను ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో కొంతమంది స్థానికులు మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం ఇవ్వడం జరిగింది.
ఇచ్చిన వెంటనే మా సొసైటీ సభ్యులు అంతా కలిసి ఏదో ఒక రూపంగా వారి సాయం చేద్దామని నిర్ణయించుకోవడం జరిగింది.
అదే క్రమంలో కొంతమంది దాతల దగ్గరికి వెళ్లి ఆ కుటుంబానికి రెండు నెలల సరిపడా 50కేజీ రైస్ 5 కేజీ నూనె రెండు నెలల సరిపడు చిల్లర సామాన్ వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది.
పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున వారికి. ఏదో ఒక సహాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.
కార్యక్రమానికి సహకరించిన కంపెల్లి కుటుంబం మరియు గణేష్ రాజేందర్ కేకే 5 అపార్షిప్ వారికి మరియుమందమర్రి పట్టణ నందిపట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, ఎండీ జావిద్ పాషా, లోబో చిటు తదితరులు పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున వారికి. ఏదో ఒక సహాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.
కార్యక్రమానికి సహకరించిన కంపెల్లి కుటుంబం మరియు గణేష్ రాజేందర్ కేకే 5 అపార్షిప్ వారికి మరియుమందమర్రి పట్టణ నందిపట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, ఎండీ జావిద్ పాషా, లోబో చిటు తదితరులు పాల్గొన్నారు..

## అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్న కొండమల్లేపల్లి ఎస్సై.



అక్షర విజేత,కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి చౌరస్తాలో రోడ్డు పెట్రోలింగ్ చేయుచుండగా ఒక డీసీఎం వాహనంలో చెరుకుపల్లి సతీష్ తండ్రి ముత్తయ్య గ్రామం నిడమనూరు అను వ్యక్తి 12 ఆవులను కట్టేసి క్రూరంగా నీళ్లు మరియు ఆహారం పెట్టకుండా కుక్కి హైదరాబాదుకు రవాణా చేయుచుండగా పట్టుకొని కేసు నమోదు చేసి అట్టి పశువులను గోశాలకు తరలించి మరియు ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## సోమవారం బక్రీద్ పండుగ సెలవు కాబట్టి ప్రజావాణి రద్దు



అక్షర విజేత.మెదక్
మెదక్ జిల్లా 17వ తేదీ సోమవారం బక్రీద్ పండగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రభుత్వ సెలవు దినము కావున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి దరఖాస్తులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావొద్దని ఆయన తెలిపారు.

## మల్లు బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేపభాస్కర్ రెడ్డి, చేపంగి ప్రవీణ్



అక్షర విజేత మహేశ్వరం
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మా మల్లు భట్టి విక్రమార్క,పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ప్రజా భవన్ లో జన్మదిన వేడుకలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,సమక్షంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘ్నేశ్వర్,చేపంగి.ప్రవీణ్ గళ్ళ శ్రీకాంత్, పిఏ అజాయ్ నాయుడు, తదితరులు పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో కోళ్లపడకల్ చేపంగి.ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




# సిద్దిపేట జిల్లాలో 17వ తేదీ నాడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

అక్షర విజేత సిద్దిపేట
ఈనెల 17 వ తేదీ సోమవారం నాడు బక్రీద్ పండగ ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఒక ప్రకటన తెలిపారు. 17 వ తేదీ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం లేనందున జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రుషికొండ రాజకోటపై జగన్ ఏం సమాధానం చెబుతారు?: ప్రత్తిపాటి

## కనపర్రులో తెదేపా విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి



అక్షర విజేత కనపర్రు
ఇంతకాలం దాచిపెట్టిన రుషికొండ రాజకోట రహస్యాలపై జగన్ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. అయిదేళ్లపాటు జగన్‌రెడ్డి జనం సొమ్ముతో ఏ స్థాయిలో జల్సా చేశారో, పేదల పక్షపాతిని అంటూ వందల కోట్లు విలాసాలకు ఎలా తగలేశారో ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చిన రుషికొండ కట్ట డాలే చెబుతున్నాయన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఏకంగా రూ. 45 కోట్లతో సోకులు చేసుకున్నది చాలక రుషికొండలో రూ. 450 కోట్లకు పైగా ఖర్చు పెట్టి నిర్మాణాలు ఎందుకు చేపట్టారో చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు ప్రత్తిపాటి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు చిలకలూరిపేటలో తెలుగుదేశం కూటమి విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం నాదెండ్ల మండలం కనపర్రులో విజయోత్సవ సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగానే పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అద్భుత విజయాన్ని అందించిన ప్రజలకు ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. వైకాపా ప్రభు త్వం అయిదేళ్ల పాలనలో దాచుకోవడం, దోచుకోవడం, నచ్చినవాళ్లకు కాంట్రాక్టుల రూపంలో వందలు, వేల కోట్లు సంతర్పణ తప్ప మరో పనే చేయలేదనడానికి తాడేపల్లి ప్యాలెస్, రుషికొండ నిర్మాణాలు ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశా ల్లో అయినా వీటిపై జగన్ నోరు విప్పకతప్పదన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరిమీద కక్ష సాధించా ల్సిన పనిలేదని, చేసిన తప్పులే వాళ్లను సంకెళ్ళయి వెంటాడతాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడుస్తుందని, సస్యశ్యామల విశ్వనగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. చిలకలూరిపేటతో పాటు కనపర్రును అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# తుంకిపల్లి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం తుంకిపల్లి గ్రామంలో ఆదివారం సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఆకర్షణీయమైన ఆఫర్ల లింక్ ల మీద క్లిక్ చేయవద్దని సూచించారు. ఆన్ లైన్ లావాదేవీ సౌకర్యంగా ఉన్నప్పటికీ హ్యాకింగ్ బారిన పడే అవకాశం ఉందని అన్నారు. ఓటిపిలు, సీవివి , బ్యాంక్ ఖాతా వ్యక్తిగత వివరాలను ఇతరులకు చెప్పకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్యాం, రవి, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిందేపల్లి రోడ్డు దెబ్బ ఎక్స్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అబ్బా



అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
వైసిపి ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రజలను కాదని ఎలెక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ (ఈసీఎల్) కంపెనీకి అమ్ముడుపోయి ఏర్పేడు మండల పరిధిలోని చిందేపల్లి కృష్ణంపల్లి దుర్గి పేరి నాగంపల్లె నచ్చనేరి పొంగూరు రాజుల పాలెం బండిమానుపల్లె మల్లంపల్లి పరమాలపల్లె వాసులను ఈసీఎల్ కర్మాగారం వద్ద ఉన్న చిందేపల్లి రోడ్డు ద్వారా వెళ్ళనీయకుండా ఈ దారిని మూసేయాలని ఎదురుచూస్తున్న ఈసీఎల్ యాజమాన్యంతో చేతులు కలిపి గ్రామస్తులను ముప్పుతిప్పలు పెట్టి అక్రమ కేసులు పెట్టి గృహనిర్బంధం చేసి తన అధికార బలంతో పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి వారిపై దాడులు చేయించి తన అనుచరులతో పోలీసులపై దాడులు చేయించి ఆ దాడులను గ్రామస్తులే చేయించారని చిత్రీకరించి 18 మంది గ్రామస్తులపై మరియు గ్రామస్తులకు మద్దతుగా నిలిచిన జనసేన నాయకులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయించి జైలుకు పంపారు స్థానిక ఎమ్మెల్యే అండదండలతో పోలీసులు గ్రామస్తులను ఆడ మగ అనే తేడా లేకుండా లాటితో బూటు కాలితో తన్నడం కొట్టడం కేసులు పెట్టడం గ్రామస్తులను హాస్పిటల్కు పోనివ్వకుండా పోలీసులను గ్రామంలో పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం గ్రామస్తులను రెండు నెలలు పాటుగా గ్రామంలోకి రానివ్వకుండా గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం రాత్రి వేళలో పోలీసులను పంపి ఆడవారిని భయపెట్టి భయభ్రాంతులకు గురి చేయడం ఈసీఎల్ కంపెనీకి రోడ్డు వదిలేస్తే కేసులు మాఫీ చేస్తామని బెదిరించడం జరిగింది కంపెనీ స్థాపించకు ముందు కొన్ని దశాబ్దాలుగా ఉన్న చిందేపల్లి రోడ్డును మూయించి వేయడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన గ్రామస్తులు అంగీకరించకపోగా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ పోరాటం చేశారు ఆ పోరాటంలో భాగంగానే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ పాలనను మట్టికరిపించాలని దృఢ సంకల్పంతో కృషిచేసి సోషల్ మీడియా వేదికగా తమకు జరిగిన అన్యాయాన్ని నియోజకవర్గం పూర్తిగా విస్తరింపజేశారు మధుసూదన్ రెడ్డి ఓటమికి పెద్దపీట వేశారుప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పందించి
నేటికీ కోర్టుల చుట్టూ వాయిదాలకు తిరుగుతూ పోలీస్ స్టేషన్లో సంతకాలు పెడుతూ నరకయాతన అనుభవిస్తున్న గ్రామస్తుల సమస్యను పరిష్కరించి అక్రమ కేసులు బనాయించబడిన వారికి మోక్షం కల్పించాలని ఈ సమస్యపై విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నా ఏర్పేడు మండల పరిధిలోని గ్రామ ప్రజలు

# బాధిత కుటుంబానికి శ్రీమిత్ర సేవా సమితి ఆర్ధికసాయం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీం సిర్పూర్ మండలం జక్కాపూర్ గ్రామంలో నివసించే పిప్రే సంతోష్ ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో మృతి చెందారు ఆదివారం శ్రీ మిత్ర సేవా సమితి సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10.000/- ఆర్థిక సహాయం అందించారు సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్ ను సభ్యులు కోరారు అధ్యక్షులు సుంకరి తిరుపతి టీ. ప్రభాకర్ ఎస్ బాలకృష్ణ వినోద్ మల్లేష్ గంగారం కేదారి పాల్గొన్నారు

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో జర్నలిస్టు ముత్తయ్య జన్మదిన వేడుకలు



అక్షర విజేత మహేశ్వరం
ఆంధ్రప్రభ పత్రిక జర్నలిస్టు ముత్తయ్య ముదిరాజ్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డిని, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ముత్తయ్య ముదిరాజ్ కి శాలువా కప్పి,కేక్ కట్ చేయించి,మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు డి రమేష్ ముదిరాజ్,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి జల్పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ హమీద్ భాయ్ , మహేశ్వరం పీఏసీఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,మహేశ్వర్ మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, వాసు బాబు, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బక్రీద్ ప్రత్యేక ప్రార్థన వేళలు

అక్షర విజేత,ప్యాపిలి:
మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పర్వదినాన్ని జరుపుకోనున్నారు. పట్టణంలోని కొత్త ఈద్గాలో సోమవారం ఉదయం 8 గంటలకు సామూహిక ప్రార్థనలు ప్రారంభం అవుతాయని ప్రభుత్వ సర్ ఖాజీ మహబూబ్ ఖాన్ తెలిపారు. 7-30 గంటలకు మహబూబ్ సుభాని కట్ట నుంచి సామూహికంగా తక్బీర్ పాఠీస్తూ ఈద్గాకు చేరుకోవాలని ఆయన అన్నారు. అలాగే మండల పరిధిలోని జలదుర్గంలో స్థానిక ఈద్గాలో ఉదయం 8:30 గంటలకు ఈద్ ప్రార్థనలు ప్రారంభం అవుతాయన్నారు. చిన్నపూదిళ్ల ఈద్గాలో ఉదయం 9 గంటలకు ఈదు నమాజు ప్రారంభం అవుతుందన్నారు.

# తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుని మృతి



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన బోదాసు గంగాధర్ తాడిచెట్టు పైనుండి పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే తాడి చెట్టు నుండి పడిన బోదాసు గంగాధర్ అనే గీతా కార్మికుడు శనివారం సాయంత్రం కల్లు గీత గీయడానికి వెళ్లి తాటి చెట్టు ఎక్కి అకస్మాత్తుగా కాలుజారి పడిపోవడం జరిగింది. దీంతో పక్కనే ఉన్న పంట పొలాల్లో ఉన్నవారు గమనించి కాలు జారి క్రిందపడి పోవడంతో బోదాసు గంగాధర్ అనే గీత కార్మికుడి తీవ్ర రక్తస్రావం జరగడమే కాకుండా, పక్కటెముకలు విరిగి పోవడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. బంధువుల సమాచారం మేరకు ఎయిర్ గట్ల మండల ఎస్సై ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు ప్రారంభించారు. బోదాసు గంగాధర్ తాడిచెట్టు పైనుండి పడి మృతి చెందడంతో ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం దిక్కు తోచని స్థితిలో నెలకొంది అని స్థానికులు పేర్కొంటున్నారు. మృతి చెందిన బోదాసు గంగాధర్ అనే గీతా కార్మికుడు వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని వెళ్ళదీసుకునేవాడని స్థానికులు పేర్కొంటున్నారు. తాళి చెట్టు పైనుండి పడి మృతి చెందిన బోదాసు గంగాధర్ అని గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వైభవంగా మహంకాలమ్మ వార్షికోత్సవం





కొండపాక జూన్16అక్షరవిజేత
మహాకాలమ్మ వార్షికోత్సవం ఆదివారం నాడు వేదపండితులు వైభవంగా నిర్వహించారు .మండల పరిధిలోని బందారం గ్రామంలో సుమారు 600 సంవత్సరాల క్రితం నిర్మించిన మంకాలమ్మ ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో రెడ్డి సంగం సభ్యులు పునర్నిర్మానం భావించి పున ప్రతిష్ట కార్యక్రమాన్ని గత సంవత్సరం వైభవంగా నిర్వహించారు. పునః ప్రతిష్ట మొదటి వార్షికోత్సవాన్ని ఆదివారము నాడు ఘనంగా నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి విద్యుత్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్

అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
విద్యుత్ వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ లబ్ధిదారుల ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు డివిజన్, సబ్ డివిజన్ సెక్షన్ ఆఫీసులలో ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యుత్ ప్రజావాణిని పటిష్ట పరచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి, వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలను తీసుకుంటామన్నారు. కావునా మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏఈ ప్రమోద్ విద్యుత్ వినియోగదారులకు సూచించారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,